

ఉద్యోగ నియామకాల్లో ఆలస్యమెందుకు.?


మాట్లాడుతున్న టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

వివరాలు 20లో

- విద్యార్థులను నిర్బంధించడమెందుకు?
- విద్యార్థులేమైనా రౌడీలా, గూండాలా?
- సంఘీభావం తెలిపితే అరెస్టు చేస్తారా?
- నెలరోజుల నుంచి వెటర్నరీ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే పట్టించుకోరా
- సమస్య పరిష్కారమయ్యే వరకు విద్యార్థుల వెంటే టీడీపీ..
- టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

రంగారెడ్డి

గురువారం 3 ఆగస్టు 2017



గాడిన పడిన మిషన్ కాకతీయ

మూడో విడత పనులకు టెండర్లు పూర్తి

రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో 218 చెరువులకు టెండర్లు

9524 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పనులకు ఆటంకాలు తొలగిపోయాయి. మూడో విడత పనులు గాడిన పడనున్నాయి. దీనికి సంబంధించి టెండర్లు, అగ్రిమెంట్ల ప్రక్రియ పూర్తయ్యింది. ఉమ్మడి జిల్లాలో మూడో విడత చేపట్టిన మిషన్ కాకతీయ పనులు జూలై మొదటివారం వరకు పెద్దగా కదలిక లేదు. గతంలో చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరగటంతో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో మూడో విడత టెండర్ల ప్రక్రియ సకాలంలో ప్రారంభం కాలేదు. ప్రభుత్వం ఇటీవల దశలవారీగా బిల్లులు క్లియర్ చేయడంతో కాంట్రాక్టర్లు కొత్త పనులు చేపట్టారు. కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ జూలై మొదటివారం వరకు ప్రారంభం కాలేదు. అయితే గడిచిన 20 రోజులుగా పనులు వేగవంత మయ్యాయి. మూడో విడత ప్రభుత్వం మంజూరు చేసిన చెరువుల్లో 90శాతానికిపైగా చెరువులకు టెండర్ల ప్రక్రియ పూర్తికావడమే కాక అగ్రిమెంట్లు కూడా పూర్తయ్యాయి.

- వివరాలు 7లో..

అన్నదాతలు విశ్రమిస్తే

అన్నం దొరకదు

- పాలకులారా ఒక్కసారి బాధితకుటుంబాలను పరామర్శించండి
- అన్నదాతల ఆత్మఘోష ఏంటో తెలుస్తుంది
- రిటైర్డు న్యాయమూర్తి చంద్రకుమార్
- రైతు ఆత్మహత్యలపై పాదయాత్ర
- సంఘీభావం తెలిపిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి



20 లో

మాట్లాడుతున్న రిటైర్డు జస్టిస్ చంద్రకుమార్

కారు, క్రూజర్ ఢీ..

ఒకరు మృతి, ఏడుగురికి గాయాలు

మృతుడి నేత్రాలను దానం చేసిన కుటుంబీకులు



3 లో

కారులోనే ఇరుక్కుపోయి మృతిచెందిన కృష్ణారెడ్డి

అప్పులబాధతో యువరైతు ఆత్మహత్య 3లో

త్వరలో సంచార పశువైద్య వాహనాలు

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతున్న కలెక్టర్

7 లో

ఇక్ఫాయ్ కళాశాల వద్ద గంజాయి పట్టివేత 3లో

సమ్మెకు సన్నద్ధం..

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్
- త్వరలో ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ సమ్మె నోటీసు
- సమ్మె చేపడితే.. కొన్ని మోడల్ స్కూళ్లు మూత..
- మూడు రోజులుగా పెన్‌డౌన్‌తో నిరసన..

వివరాలు 7లో



మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు(ఫైల్)

తెలంగాణ మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్డ్ టీచర్లు సమ్మెబాట పట్టనున్నారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్నాళ్లుగా వారి సమస్యల సాధనకు ఉద్యమిస్తున్నారు. సర్కార్ వారి సమస్యలను పట్టించుకోక పోవటంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టేందుకు సన్నద్ధమవుతున్నారు

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

యువతకు 'ఉపాధి'

- డీఆర్డీఏ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ
- పరిశ్రమల్లో టెక్నికల్ యువతకు ఉపాధి కల్పనకు చర్యలు
- త్వరలో ఘట్‌కేసర్‌లో శిక్షణ కేంద్రం
- ప్రతీ మండలంలో జాబ్‌మేళా ఏర్పాటు
- డీఆర్డీవో కౌటిల్య

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)



జిల్లాలోని నిరుద్యోగ యువ తకు ఉద్యోగవకాశాలు కల్పిచేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతా ల్లోని యువ తకు వృత్తిపరమైన కోర్సుల్లో శిక్షణను ఇప్పించి, పలు పరిశ్రమలో ఉద్యోగ వకాశాలు కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో జాబ్ మేళాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. యువతకు ఉపాధిపై డీఆర్డీవో కౌటిల్య 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మేడ్చల్- మల్కాజ్‌గిరిజిల్లాలో పరిశ్రమలు అత్యధికంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో స్థానిక యువతీ యువకులకు ఉద్యోగవకాశాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతీ యువకులు ఇంజనీరింగ్, టెక్నికల్ కోర్సులు పూర్తిచేసి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నవారు చాలా మంది ఉన్నారు. గ్రామీణా భివృద్ధిశాఖ (డీఆర్డీవో) ఉద్యోగవకాశాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. వృత్తిపరమైన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కుంటున్నాం. త్వరలోనే ఘట్‌కేసర్ మండలంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి ఉద్యోగవకాశాలు కల్పిచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ.రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నా హాలు చేస్తున్నాం. అదేవిధంగా స్థానికంగా ఉన్న పరిశ్రమల అవసరాల కనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు పాలిటెక్నిక్, ఐటీఐలు శిక్షణలు ఇవ్వాలని అధికారులు నిర్ణయించాం. ప్రతీమండల కేంద్రంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతను గుర్తించి వారి విద్యార్హతల ఆధారంగా శిక్షణ ఇప్పించి ఉద్యోగవకాశాలు కల్పిచేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తు న్నాం. ఏడో తరగతి నుంచి ఆపై చదువుకున్న యువతీ యువకులు ఉద్యోగవకాశం కల్పిచేందుకు డీఆర్డీఏ ఆధ్వర్యంలో శిక్షణలు ఇవ్వనున్నాం. ఈ శిక్షణ కేంద్రాల్లో విద్యార్హతలను బట్టి అభ్యర్థుల కు ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణలు ఇవ్వనున్నారు. ఏడు నుంచి పదో తరగతి పూర్తి చేసిన అభ్యర్థులకు షాపింగ్‌మాల్స్, షోరూంల్లో పని చేసేందుకు, ఇంటర్ చదవిన అభ్యర్థులకు మల్టీమీడియా, డెటా ఎంట్రీ, వెబ్ డిజైనింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. డిగ్రీ ఆపై చదవిన అభ్యర్థులకు అకౌంట్స్ ట్యాలీ, సైన్స్ అభ్యర్థులకు ఆరోగ్యపరమైన, ల్యాబ్స్ తదితర విభాగాల్లో ట్రైనింగ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

వ్యాయామ విద్యపై
నిర్లక్ష్యపు నీడలు

- ఆటలకు నోచుకోని విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



ఫోకస్

పాఠశాల క్రీడల్లో విద్యార్థులు (ఫైల్)

పెద్దేముల్ : చదువంటే కేవలం పుస్తకాలను కుస్తీపట్టడమే కాదు. క్రీడలు కూడా విద్యలో భాగం కావాలని పలువురు పేర్కొంటున్నారు. విద్యాకమిటీలు సైతం ఇదే విషయాన్ని చెపుతున్నాయి. అయినా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదు. మానసిక వికాసానికి పాఠాలు ఎంత ముఖ్యమో, శారీరక వికాసానికి ఆటలూ అంతే ముఖ్యం. అందుకే ప్రతిరోజూ ఆటల పీరియడ్‌ను విద్యావేత్తలు పాఠ్య ప్రణాళికలో భాగం చేశారు. విద్యార్థు లతో వ్యాయామం చేయిం చాలన్నా, వారితో ఆటలు ఆడించాలన్నా పాఠశాలలో పీఈటీ తప్పనిసరిగా ఉండాలి. కానీ వికారాబాద్ జిల్లాలో ఆపరిస్థితి కనిపించడం లేదు.

పెద్ద సంఖ్యలో పోస్టుల ఖాళీ

వికారబాద్ జిల్లా వ్యాప్తంగ చాలా పాఠశాల ల్లో పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతి 100 మంది విద్యార్థులకు ఒక పీఈటీ ఉండాల్సి ఉన్నా ప్రస్తుతం ఎక్కడ అమలు కావడం లేదు. ప్రాథ మిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అయితే అసలు పీఈటీలే కనిపించడం లేదు. ఉదాహరణకు పెద్దే ముల్ మండలంలో ఐదు ప్రాథమికోన్నత, తొమ్మిది జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి.

అయితే 9జిల్లా పరి షత్ పాఠశాలలకు గాను కేవలం 4గురు మాత్ర మే పీఈటీలు పనిచేస్తున్నారు. ప్రాథమికోతన్న పాఠ శాలల్లో అసలుకే పీఈటీలను నియమించలేదు. ఒక మండలంలో ఇలాంటి పరిస్థితి ఉంటే జిల్లా వ్యాప్తం గా ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

పీఈ సెట్ కోసం పోటాపోటీ

ప్రభుత్వం ఇటీవల వ్యాయామవిద్యలో ప్రవేశాల కోసం నియమించిన పరీక్షలకు జిల్లా నుంచి సుమారు 10వేల మందికి పైగా విద్యార్థులు ఇందులో పాలొన్నట్లు తెలుస్తోంది. పీఈసెట్ కోసమే ఈస్థాయిలో పోటీ ఉంటే ఉద్యోగాల కోసం ఆశగా ఎదిరిచూస్తున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. కానీ సర్కారు పోస్టులను మాత్రం భర్తీ చేయడం లేదు. పైగాకోర్సుల్లో మరింతమందిని తీసుకుంటూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి.

అసంబద్ధంగా ఎంపిక

పీఈటీ పోస్టుల భర్తీకి ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం అసంబంద్ధంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్హులకు అన్యాయం జరుగు తున్నదనే వాదనలు లేకపోలేదు. గతంలో డీఎస్సీ ద్వారా పీఈటీ పోస్టులను భర్తీ చేసేవారు. శారీరక నైపుణ్య పరీక్ష రాతపరీక్ష ద్వారా ఉద్యోగాలు ఇచ్చేవారు. కానీ ఈవిధానాన్ని పూర్తిగా మార్చారు. ప్రస్తుతం రాతపరీక్ష ద్వారా పీఈటీలను ఎంపిక చేస్తున్నారు. అర్హత లేని వారిని ఎంపిక చేస్తే విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

పీఈటీ పోస్టులను భర్తీ చేయాలి



పాఠశాలల్లో వెంటనే పీఈటీ పోస్టులను భర్తీ చేయాలి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనంగా రెండో పీఈటీ పోస్టును భర్తీ చేయాలి. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఒకే ఉపాధ్యాయుడు వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దలేకపోతున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విధిగా పీఈటీలను నియమించి క్రీడాకారులను వెలికితీయాలి.

- ఎన్.హరిక్రిష్ణ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా కన్వీనర్ (పీఈటీ)

వ్యాయామ విద్యకు పెరుగుతున్న క్రేజీ



ఇటీవలి కాలంలో వ్యాయామ విద్యపట్ల యువకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈరంగంలో స్థిరపడే అవకాశాలుండమే ఇందుకు కారణం. ప్రభత్వం వెంటనే అన్ని పాఠశాలల్లో పీఈటీ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ చొప్పున ఉండాలన్నప్పుడు వందమంది విద్యార్థులకు ఒక పీఈటీ కావలనుకోవడం సమంజసమే కదా.

- గంగయ్య (పీఈటీ)

భక్తుల కొంగు బంగారం.. శేషసాయి మందిరం

షాద్‌నగర్‌టౌన్: షాద్‌నగర్ పట్టణ శివారులోని శ్రీ శేషసాయి మందిరం భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్నది. సుమారు 15 సంవత్సరాల క్రితం ఈ ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ విజయ్‌కుమార్, శారద దంపతులు పూనుకున్నారు. అనంతరం పలువురు దాతల సహకారంతో ఆలయం పూర్తి స్థాయిలో నిర్మాణం జరుపుకున్నది. ఈ ఆలయం ఆవరణలో గణపతి, దత్తాత్రేయ ఆలయాలు కూడా ఉన్నాయి. ప్రతి గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దాతల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీరామనవమికి సీతారామ కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. గురుపూర్ణిమతో పాటు పలు పర్వదినాల సమయంలో ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి. అలాగే తరచూ ఉచిత కంటి వైద్య, వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తారు. గతంలో ముగ్గురు పేద మహిళలకు కుట్టు మిషన్లు, మరో పేదకు ట్రైసైకిల్‌ను అందించారు. పాత జాతీయ రహదారిపై ఉన్న ఈ ఆలయానికి పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. శేషసాయిని మనసారా పూజిస్తే అన్నీ శుభాలే జరుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.



కొలువుదీరిన శేషసాయి

ఉద్యోగాలను తొలగించే యత్నం చేస్తున్నారు

- సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కవిత

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : తెలంగాణ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలను ఊడవీకేందుకు యత్నిస్తుంది. మధ్యాహ్న భోజన కార్మికులు తమకు వేతనాలు పెంచాలని రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేసినందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులపై కక్ష కట్టింది. మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి అక్షయపాత్ర సంస్థకు అప్పగించాలని చూస్తుంది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ తరపునా ఉద్యమించాల్సి ఉంటుంది. స్వచ్ఛంద సంస్థకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగిస్తే పిల్లలకు నాసిరక భోజనంతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. ఎంతో మంది కార్మికులు దీనిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నారు. అంగన్‌వాడి, ఆశావర్కర్లకు ప్రభుత్వం వేతనాలు పెంచటం హర్షణీయం. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి.



విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

శంకర్‌పల్లి : విద్యుదాఘాతానికి ఓ వ్యక్తి మృతి చెందాడు. మహారాజ్‌పేట్ గ్రామానికి చెందిన అంజయ్య(60) బుధవారం అదే గ్రామంలో క్రిష్ణ అనే వ్యక్తితో కలిసి సొసైటీ భవనానికి కలర్ వేస్తున్నాడు. ఇనుప నిచ్చెనను పక్కకు జరుపుతుండగా కరంటు వైర్లు తగిలాయి. కరంటు షాక్ తగిలి అంజయ్యకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా అంజయ్య మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం



అదృశ్యమైన విష్ణు(ఫైల్)

కందుకూరు : యువకుడు అదృశ్యమైన సంఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితులు బుధవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని ఆకులమైలారం గ్రామానికి చెందిన వరికుప్పల విష్ణు(30) జూలై 20వ తేదీన తన భార్య వరలక్ష్మితో కలిసి దెబ్బడగూడ గ్రామంలో ఉన్న చెల్లెలు ఇంటికి వచ్చాడు. అదేరోజు ముచ్చర్ల గ్రామానికి వెళ్లివస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువులు గ్రామాల్లో వెతికినా దొరక్కపోవడంతో బుధవారం భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రవికుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇక్ఫాయ్ కళాశాల వద్ద గంజాయి పట్టివేత

శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండలంలోని దొంతాన్‌పల్లి ఇక్ఫాయ్ కళాశాల వద్ద గంజాయి పట్టుపడింది. కళాశాలలోని బేకరీకి వస్తువులను తీసుకెళ్లే ఆటోలో సుమారుగా 6గ్రాముల గంజాయి సెక్యూరిటీ బుధవారం పట్టుకున్నారు. వెంటనే కళాశాల వారు శంకర్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆటో డ్రైవర్ రాజేష్ రాజక్‌ను అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల సీఐ గురవయ్య, శంకర్‌పల్లి ఎస్‌ఐ క్రాంతికుమార్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆటోలో గంజాయి వస్తుందని ముందుగానే సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం రావడంతో తనిఖీ చేయగా ఆటోలో డ్రైవర్ సీటు కింద గంజాయి పట్టుపడింది. సంపన్న కుటుంబాలకు చెందిన పిల్లలు కొందరు డ్రగ్స్‌కు అలవాటు పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆధునికత పేరుతో ఇక్కడ విచ్చలవిడిగా రాజ్యమేలుతుందని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు విడుదల చేసిన డ్రగ్స్ జాబితాలో ఇక్ఫాయ్ కళాశాల ఉండటం కొసమెరుపు.

ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

శంకర్‌పల్లి : విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ ఉపాధ్యాయుడికి గ్రామస్థులు దేహశుద్ధి చేశారు. గ్రామస్థులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జన్వాడ గ్రామానికి చెందిన ఓ యువతి నగరంలోని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నది. కాగా జన్వాడ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తలారి ఆశీర్వాదం మంగళవారం కళాశాల వద్దకు వెళ్లి యువతిని బైకుపై తీసుకెళ్లాడు. అమ్మాయి స్నేహితులు గమనించి వెంటనే విషయాన్ని కుటుంబీకులకు చేరవేశారు. కుటుంబీకులు, గ్రామస్థులు వెంటనే ఉపాధ్యాయుడు నివాసముండే కిస్మత్‌పూర్‌కు చేరుకున్నారు. ఇంటి చిరునామా తెలుసుకుని ఇంట్లో నుంచి యువతిని తీసుకొచ్చారు. బయపడిన ఉపాధ్యాయుడు ఆశీర్వాదం బుధవారం పాఠశాలకు రాలేదు. పంచాయితీ మాట్లాడటానికి రావాలని కుటుంబీకులు ఉపాధ్యాయులకు తెలిపారు. ఉపాధ్యాయుడిగా ఉంటూ ఇలా చేయడమేంట్రా.... అంటూ కుటుంబీకులు, గ్రామస్థులు ఉపాధ్యాయుడు ఆశీర్వాదంపై దాడిచేసి చితకబాదారు. పోలీస్ స్టేషన్‌కు ఇరువర్గాలు చేరుకున్నా ఫిర్యాదు చేసుకోకుండానే బయటనే మాట్లాడుకుని రాజీ పడ్డారు. ఈ విషయమై నార్సింగ్ సీఐ రమణ గౌడ్‌ను వివరణ కోరగా ఫిర్యాదు రాకపోవడంతో కేసు నమోదు కాలేదని తెలిపారు.

ఇసుక ఫిల్టర్ల ధ్వంసం

నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తాడిపర్తిలో ఘటన



ఫిల్టర్ నడిపిన ప్రదేశం

యాచారం : యాచారం మండలం తాడిపర్తి గ్రామంలో ఆరు ఇసుక ఫిల్టర్లను రెవెన్యూ, పోలీస్ అధికారులు బుధవారం సాయంత్రం ధ్వంసం చేశారు. ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో జంగారెడ్డి, బైకని పాండు, బైకని జంగయ్య, ముప్పిడి బావయ్య, జంగయ్య, నారయ్యలు గత కొంతకాలంగా అధికారుల కళ్లుగప్పి ఫిల్టర్ ఇసుక తయారుచేసి గ్రామాలకు రాత్రి వేళ పంపుతున్నారు. దీనిపై ఇటీవల యాచారం పోలీసులకు సమాచారమందింది. దీంతో యాచారం ఎస్‌ఐ వెంకటేష్ రెవెన్యూ అధికారులతో కలిసి బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఇసుక ఫిల్టర్లను కూల్చారు. ఫిల్టర్ ఇసుక తయారుచేస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటయ్య చెప్పారు. రెవెన్యూ అధికారుల ఆదేశం మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

కారు, క్రూజర్ ఢీ..

- ఒకరి మృతి, ఏడుగురికి గాయాలు
- మరొకరి పరిస్థితి విషమం
- మృతుడి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు



రోడ్డు ప్రమాదానికి కారణమైన క్రూజర్

కందుకూరు : కారు, క్రూజర్(తూఫాన్) ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో కారు యజమాని అక్కడికక్కడే మృతి చెందగా, అందులో ప్రయాణిస్తున్న మరొకరితోపాటు క్రూజర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలైన సంఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన కుడుముల కృష్ణారెడ్డి(55) నగర శివారులోని బీఎన్‌రెడ్డి నగర్‌లో స్థిరపడ్డాడు. బుధవారం ఉదయం అదే జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన బి.పర్వతాల్‌రెడ్డితో కలిసి బీఎన్‌రెడ్డి నగర్ నుంచి కల్వకుర్తికి టీఎస్ 08 ఇక్యూ7443 స్విఫ్ట్ కారులో వెళ్తుండగా మండల పరిధిలోని దెబ్బడగూడ గేటువద్ద కల్వకుర్తి నుంచి వస్తున్న క్రూజర్ బలంగా ఢీకొట్టడంతో కారు నడుపుతున్న కృష్ణారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న బి.పర్వతాల్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. క్రూజర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. క్రూజర్‌లో ప్రయాణిస్తున్న రామచంద్రయ్య (కడ్తాల్), కిషన్ (తలకొండపల్లి), కరీమ(అచ్చంపేట), ఎ.రవి(కల్వకుర్తి), శ్రీశైలం(కల్వకుర్తి)లను ఆమనగల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కృష్ణారెడ్డి శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కందుకూరు ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు.

మృతుడి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుడుముల కృష్ణారెడ్డి నేత్రాలను దానం చేయడానికి అతని భార్య కె.పారిజాత ముందుకువచ్చారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా, తన భర్త నేత్రాలను దానం చేయనున్నట్లు పారిజాత ఆస్పత్రి వైద్యులకు తెలిపారు. దీంతో ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రి వైద్యులకు సమాచారం అందించడంతో నేత్రాలను తీసుకున్నట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య



మృతి చెందిన కటికం రాంచంద్రయ్య(ఫైల్)

చేవెళ్ల రూరల్ : ఆర్థిక పరిస్థితి, అప్పుల బాధతో ఓ యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కటికం రాంచంద్రయ్య(38) తనకున్న మూడు ఎకరాల భూమిలో పత్తి, మొక్కజొన్న తదితర పంటలు వేశాడు. అయితే గతేడాది కూడా ఇవే పంటలు సాగు చేసినప్పటికి దిగుబడి సరిగ్గా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలంటూ బాధపడుతూ మంగళవారం సాయంత్రం పొలం దగ్గర పురుగుల మందు తాగి చనిపోతున్నట్లు తన అల్లుడు బి.శ్రీనివాస్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా పడిపోయి ఉన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించిందని మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లాలని ప్రభుత్వ వైద్యులు సూచించారు. వికారాబాద్‌లోని మిషనరీ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరిశీలించి మృతిచెందాడని నిర్ధారించారు. ఈమేరకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలి



నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు

రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు

చేవెళ్ల రూరల్ : గురుకుల తరహాలోనే మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు రూ.18వేలు వేతనం వెంటనే ఇవ్వాలని మోడల్ స్కూల్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్‌లో బుధవారం పలువురు ఉపాధ్యాయులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఒకసారి ఆలోచించి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇస్తున్న రూ.7500 జీతం సరిపోవడం లేదన్నారు. గురుకుల పాఠశాల మాదిరిగానే రూ. 18వేలు చెల్లించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు ప్రభుత్వం పెంచకపోవడం దారుణమన్నారు. చాలీచాలని వేతనాలతో ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు కుటుంబాలను నెట్టుకొస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే రోజుకో నిరసనతో ఉద్యమం ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు రుబియ, జ్యోతి, పల్లవి, స్వప్న, సంధ్య, శాంతి, విద్యారాణి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటస్వామి, వెంకటరామ్, యాదయ్య, యాదమ్మలు ఉన్నారు.

ఒకే ఈతలో మూడు లేగదూడలు

గంటలోపే మృత్యువాత

కేశంపేట : మండల పరిధిలోని లింగంధన గ్రామంలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. వడ్ల సురేష్‌కు చెందిన ఆవు ఒకే ఈతలో మూడు లేగదూడలకు జన్మనిచ్చింది. అయితే అవి బలహీనంగా ఉండడంతో గంటలోపే చనిపోయాయి. సాధారణంగా ఆవు ఈతలో ఒక లేగదూడకు మాత్రమే జన్మనిస్తుంది. కానీ ఆవుకు ఇది నాల్గో ఈతలో మూడు లేగదూడలకు జన్మనిచ్చినా అవి చనిపోవడంతో రైతు తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు.



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
\- మేనేజర్

శంకర్‌పల్లి డిప్యూటీ తహసీల్దార్‌గా మల్లారెడ్డి

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి డిప్యూటీ తహసీల్దార్‌గా మల్లారెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. శంకర్‌పల్లిలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న అశోక్ చేవెళ్ల మండలానికి బదిలీపై వెళ్లగా, షాబాద్‌లో ఆర్ఐగా పనిచేస్తున్న మల్లారెడ్డి పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు.

సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలి

● తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ శ్రీవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాబాద్: సెప్టెంబరు 17ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పార్టీ కర్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లాండ్ నుంచి 1947 ఆగస్టు 15న స్వాతంత్యం పొంది దేశమంతా సంబరాలు చేసుకుంటుంటే తెలంగాణ ప్రజలు మాత్రం రాజాకర్ల నిరయశ ఆర్థిక ఆత్మగౌవర దోపిడీకి గురయ్యారని తెలిపారు. భారత ప్రభుత్వం 1948 సెప్టెంబర్‌లో జరిపిన ఆపరేషన్‌లో ఫలితంగా పాకిస్తాన్‌లో కలవడానికి ప్రయత్నం చేస్తున్న నిజాం ప్రభుత్వం మతతత్వ పోకడలను నీరుకరూస్తూ నాటి హోం మంత్రి సర్ధార్ వల్లభాయిపటేల్ కృషితో తెలంగాణ రాష్ట్రం భారత యూనియన్‌లో కలిసిందని నాటి తెలంగాణ లో భాగంగా మరార్వాడా, కన్నడ, ప్రాంతాలు ఉన్నందున మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు అధికారికంగా నిర్ణహిస్తున్నందున కేసీఆర్ కూడా సెప్టెంబర్ 17ను కూడా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడిన జూన్2 ననే ప్రభుత్వం ఇంత ఘనంగా నిర్వహిస్తుంటే భారతదేశంలో తెలంగాణ కలిసిన దినం సెప్టెంబర్ 17ను అంతకన్న ఎక్కువ ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రజాకర్ల వారసులమని చెప్పుకునే ఎంఐఎం పార్టీతో స్నేహం చేసే కేసీఆర్ ఎలా తెలంగాణ బిడ్డ ఎలా అవుతారని, ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహేశ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు లాంబడి రాము, నరేందర్‌రెడ్డి, నాయకలు హరీష్, రాజేందర్, నవీణ్, శ్రీశైలం, విష్ణు, మాణిక్యం పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం హర్షణీయం'


బాధితుడి కుటుంబానికి నగదును అందిస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల రూరల్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోనేందుకు ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయమాని చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య తెలిపారు. ఇటివల శంకర్‌పల్లి మండలంకు చెందిన ప్రతాప్ అనే బాలుడు రోడ్డు ప్రమాదంలో రెండు చేతులు కోల్పోవడంతో అతనికి ఆర్థిక సహాయంగా గుడిమాల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ యాదగిరి రూ.10వేలు ఆర్థిక సహాయం చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య చేతులు మీదుగా బుధవారం పంపిణీ చేశారు. మొయినాబాద్ జడ్పీటీసీ చంద్రలింగంగౌడ్ కూడా మరో రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. రెండు చేతులు కోల్పోయిన బాలున్ని ఆదుకునేందుకు ముందుకు రావడం పట్ల వారిని ఆభి నందించారు.

'అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు'

చేవెళ్ల రూరల్: 30 సంవత్సరల్లో చేయాలేని అబివృద్ధి మూడు సంవత్సరాల్లో చేవెళ్ల మండలంలో టీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసి చూపించామని చేవెళ్ల టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్వర్‌రెడ్డి, గుడిమాల్కాపూర్ డైరెక్టర్ యాదగిరి తెలిపారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల్లో చేవెళ్ల మండలానికి 35 కోట్ల నిధులతో అభివృద్ధికి పనులకు శ్రీకారం చుట్టమన్నారు. ఈ సమావేశంలో మండల ఎంపీ టీసీల ఫోరం అధ్యక్షుడు కె.నర్సిహరెడ్డి, ఎంపీటీసీ మాల వితలయ్య, మండల ఉపాధ్యక్షుడు బి. నర్సింలు, వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఉన్నారు.

'దాతలు ముందుకు రావాలి'

షాబాద్: పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని షాబాద్ ఎంఈవో గోపాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కేశవగూడ పాఠశాలకు షాద్‌నగర్‌కు చెందిన వ్యాపార వేత్త నరేష్ రూ 20వేలు ఖర్చు చేసి 14 బేంచిళ్లను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో గోపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. అదే విధంగా విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నక్క రవీందర్‌గౌడ్, పాల్గొన్నారు.

గ్లోబల్ కళాశాలలో ఓరియంటేషన్ డే

మొయినాబాద్: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తమ తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని మొయినాబాద్ సీఐ ఎస్ సునిత పేర్కొన్నారు. బుధవారం మండల పరిదిలోని గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్‌డే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో మంచి పైరుగులుగా ఎదగాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్య క్రమంలో కళాశాల కార్యదర్శి ఆరీపోద్దీన్, డైరక్టర్ మినాజూద్దీన్, డిప్యూటి డైరక్టర్ ఫసీయూద్దీన్, ప్రిన్సీపాల్ రవిందర్ తివారి ఉన్నారు.

విద్యార్థినులలను వేధిస్తే కఠిన చర్యలు

● శంషాబాద్ జోన్ షీ టీమ్ ఎస్ఐ దెబోరా


పాఠశాలలో మాట్లాడుతున్న షీ టీమ్ ఎస్ఐ

షాబాద్: విద్యార్థినులు, యువత, మహిళలను ఎలాంటి వేధింపులకు గురి చేసిన కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ జోన్ షీ టీమ్ ఎస్ఐ దెబోరా హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీమ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకతాయిల వేధింపులు, ఆసభ్య ప్రవర్తనలపై విద్యార్థులు, మహిళలు ధైర్యంగా షీ టీమ్‌లకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి వేధింపులకు గురి చేసే ఆకతాయిల ఆటలు కట్టిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆకతాయిల వేధింపుల నుంచి ఎలా ఎదుర్కోవాలని అవగాహన కల్పించారు. ఎవరైన విద్యార్థులను, యువకులు వేధిస్తే, వెంట అనుసరిస్తే వెంటనే వాట్సాప్ ద్వారా కాని 100 నెంబర్ డయల్ చేసిగాని నేరుగా తనకైన ఫోన్ చేయవచ్చునని దెబోరా విద్యార్థినులకు సూచించారు. అలాంటి యువకులు, ఆకతాయిలు, వారి తల్లిదండ్రు లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి వారి పరివర్తనలో మార్పు తీసుకు వస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినిలు సత్ప్రవర్తనతో ముందుకు సాగి జీవితాన్ని పూలబాటగా మలచుకోవాలే తప్ప ఎలాంటి చెడు ప్రభావాలకు ఆకర్షణలకు గురికావద్దని దెబోరా సూచించారు. ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్ విషయంలో కఠిన వైఖరి తప్పదని హెచ్చరించారు. ఎవరైనా తమ పట్ల ఆసభ్యంగా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం అందిస్తే వారి ఆట కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

మొయినాబాద్: మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి, కనకమామిడి గ్రామాల్లో బుధవారం విద్యుత్ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇటీవల ఆయా గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు దొంగతనానికి గురిఅవుతండటంతో ఈ విషయమై రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపేందుకు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొయినాబాద్ సీఐ సునిత రైతులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ ఏఈ జోషఫ్, సర్పంచులు జి రమేష్, గూడూరు లక్ష్మి ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన

షాబాద్ : మండల పరిధిలోని పోతుగల్ ఉన్నత పాఠశాలలో మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై బుధవారం విద్యార్థులకు పూర్తి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రుబెల్లా టీకాను 09 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మొయినాబాద్: మండల పరిదిలోని పెద్దమంగళారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వారం రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్న అభయ ఆంజనేయస్వామి సహిత నవగ్రహ, గణపతి, నూతన ఆలయ శిఖర ధ్వజస్థంభ ప్రతిష్టాపనోత్సవాలు బుధవారం ముగిశాయి. ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం ఆలయంలో ఆంజనేయ స్వామికి, వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాగశాల బలిహరణ, కుంభోద్వాసన, ప్రాణప్రతిష్ట, మహాకుంభాభిషేకం, ప్రథమా రాధన, మహాదాశీర్వచనముల కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో స్వా మివారికి పూలు, పండ్లతో అభిషేకాలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చే శారు. పెద్దమంగాళారం గ్రామం నిర్వహిస్తున్న హనుమాదేవాలయ పూజా కార్యక్రమాల్లో హైదరాబాద్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల ముగిపుకావడంతో భక్తులు అధిక సం ఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మె ల్యే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పెద్దమంగళారంలోని హనుమాన్ ఆలయంలో జరుగుతున్న ఉత్సవా ల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయాల నిర్మాణం మూలంగా గ్రామాల్లో ఆధ్యాత్మికత నెలకొంటుందని అర్చకులు తెలిపారు. గత నెల 28న ఉత్సవాలు ప్రారంభం నుంచి జియాగూడ రంగానాథస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఎస్ రాజగోపాలచార్య ఆధ్వర్యంలో 28 మంది పూజారులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

పింగళి వెంకయ్య జయంతి


వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

శంకర్‌పల్లి: జాతీయ జెండా రూపకర్త, స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య జన్మదినాన్ని శంకర్‌పల్లిలో ఘనంగా జరుపుకున్నారు. హిందూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పింగళివెంకయ్య జన్మదినాన్ని జరిపారు. పింగళి వెంకయ్య చేసిన సేవలు అమోఘమని, యువత ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని హిందూ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, రాజ్‌కుమార్, రమేష్, శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు ఉన్నారు.

'రైతులను ఆదుకోవాలి'

చేవెళ్ల రూరల్ : వర్షాలు లేక పంటలు ఎండుతున్న తరుణంలో ప్రభుత్వం వెంటనే మేఘమదనం చెపట్టి వర్షాలు కురిపించే కార్యక్రమం చేపట్టాలని ఆలూర్ పీఎసీఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో పడకపోవడంతో పంటలు ఎక్కడిక్కడ ఎండిపోతున్నాయని వాపోయారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపల్లి సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనం మహేందర్‌రెడ్డి, పాటి దామోదర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

దూషణ కేసులో ముగ్గురికి రిమాండ్

మాడ్గుల : కలకొండ పంచాయతీ సంద్రలగడ్డ తండాకు చెందిన రాత్లావత్ నరేశ్‌ను కులం పేరుతో దూషించి దాడి చేసిన కలకొండ గ్రామానికి చెందిన పులి కొండల్, పులి వెంకటేశ్, మేర వెంకటేశ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరీశ్‌కుమార్ తెలిపారు. బుధవారం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

పదో రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్షలు

కడ్తాల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దాసు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 10వ రోజుకు చేరాయి. దీక్షాశిబిరాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు.

మరుగుదొడ్ల బిల్లులందక ఇక్కట్లు


బిల్లులు చెల్లించాలని ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు(ఫైల్)


నిర్మించుకున్న మరుగుదొడ్డి

- ఏడాదిన్నర కాలంగా చెల్లింపులు నిల్
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొన్న లబ్ధిదారులు బిల్లులం దక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలల తర బడి బిల్లుల కోసం మండల పరిషత్ కార్యాలయం, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నిర్మించుకొన్న వెంటనే బిల్లులు చెల్లిస్తామన్న అధికారుల హామీతో లబ్ధిదారులు అప్పులు తెచ్చి మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఈజీఎస్‌లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.12 వేలు అందిస్తుంది కదా అన్న భావనతో చాలా మంది పేదలు ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. కొందరు ఎలాగో అలాగా నిర్మాణాలు పూర్తి చేసుకోగా మరికొందరు డబ్బులు అందక అసంపూర్తిగా వదిలేశారు. ఆమనగల్లు పట్టణంలో సుమారు 200 మందికి బిల్లులు రావాల్సి ఉంది. బిల్లుల కోసం ఎంపీడీవో, పలువురు ప్రజాప్రతిని ధులకు విన్నవిస్తే ఉన్నతాధికారులకు నివేదించా మని నిధులు విడుదలైన వెంటనే అందిస్తామని ఏడాదికి పైగా దాట వేత సమాధానంతో వస్తున్నా రని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇటీవల వార్డు సభ్యులు, పలువురు నాయకులు మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపు గురించి అధికారులకు వినతి పత్రాలు కూడా అందజేశారు. అయినా స్పందన లేదు. నిధులు విడుదల కానప్పుడు నిర్మాణాలు ఎలా చేసుకోమన్నారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. వారంలోగా బిల్లులు అందించకపోతే మండలపరిషత్ ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఏడాదిన్నరగా తిరుగుతున్నాం..



మరుగుదొడ్డి నిర్మాణం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా రెండేళ్ల క్రితం మంజూరైంది. అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి నిర్మాణం పనులు ప్రారంభించారు. తనతోపాటు గుర్రంగుట్ట కాలనీలో 16 మందిమి అప్పులు చేసి మరుగుదొడ్లు నిర్మించుకున్నాం. ఏడాదిన్నర కాలంగా బిల్లుల కోసం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఇస్తామంటున్నారే తప్ప ఇవ్వడం లేదు. **- గంజి వరలక్ష్మి, లబ్ధిదారురాలు**

ప్రతిపాదనలకే పరిమితమైన బీటీ రోడ్ల నిర్మాణం


బీటీకి నోచని ఖానాపూర్-మెదక్‌పల్లి రోడ్డు

తలకొండపల్లి : మండల పరిధిలోని పలు గ్రామాలకు బీటి రోడ్ల నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. నేతల హామిలు అమలు కు నోచుకోవడం లేదు. రోడ్లు సరిగ్గా లేని కారణంగా రవాణ సదుపాయం లేక రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా బీటి రోడ్లకు ప్రతిపాదనలు పంపుతున్న ప్రయోజనం లేకుండాపోతుంది.అసలే అంతఅంత మాత్రంగా ఉన్న గ్రామీణ రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా పాడయ్యాయి. బిటి రోడ్ల నిర్మాణం గురించి పలు పార్టీల ,సంఘాల నేతలు ఆందోళనలు సైతం చేపట్టారు. మండల పరిధిలోని జూలపల్లి నుండి మండల కేంద్రానికి , ఖానాపూర్‌నుండి మెదక్‌పల్లి వరకు , చౌదర్‌పల్లి నుంచి వెల్జాల్ వరకు , చెన్నంపల్లి నుంచి వెల్జాల్, చీపునుంత, చెన్నారం తదితర గ్రామాల రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. ఇప్పటికైన ఆయా రోడ్లను బిటీగా మార్చి ప్రజల ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

కళాశాల భవనం నిర్మించాలని వినతి



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవ నం నిర్మించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. 17 ఏళ్లుగా కళాశాలకు భవనం నిర్మించక ఉన్నత పాఠశాలలో అసౌకర్యాల నడుమ కొనసాగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. సరైన గదులు లేక చెట్ల కింద తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివశంకర్, మండల అధ్యక్షుడు ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు. **(ఆమనగల్లు)**

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించడాన్ని హర్షిస్తూ మాడ్గులలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో బుధవారం కాంట్రాక్ట్ ఉద్యోగులు సంబు రాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మిఠాయి లు పంచారు. తమ పట్ల సీఎం ఔదార్యం చూపారని సంతోషం వ్యక్తం చేశారు. ఏఈ రాజశేఖర్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీను, దర్‌సింగ్ ఉన్నారు. **- (మాడ్గుల)**

బాధితుడికి ఎమ్మెల్సీ పరామర్శ



కడ్తాల టోల్‌ప్లాజా వద్ద సోమవారం రాత్రి దాడి ఘటనలో గాయపడిన మహేశ్‌ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు. దాడి ఘటనపై నారాయణరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ వెంట నాయకులు జహంగీర్, రామకృష్ణ, నరేశ్‌నాయక్, శంకర్ నాయక్, బిక్షపతి ఉన్నారు. **- (కడ్తాల్)**

మొక్కల పెంపకంపైనే భావితరాల మనుగడ


మొక్కలు నాటుతున్న రామావత్ సిరోలిపంతు

ఆమనగల్లు : భావితరాలకు మనుగడను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మైసిగండి మైసమ్మ ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ సిరోలిపంతూ అన్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరు ఉద్యమంగా మొక్కలు నాటాలని కోరారు. కడ్తాల మండలం మైసిగండి మైసమ్మ, శివాలయం దేవాలయ ఆవరణలో బుధవారం ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు హరితహారం నిర్వహించారు. సిరోలిపంతూ పాల్గొని ఆలయ కార్యానిర్వహణ అధికారి స్నేహలతతో కలిసి మొక్కలు నాటారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కూడా మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పించారు. వృక్షసంపద పెంపుపైనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందన్నారు. సిబ్బంది రమాదేవి, చంద్రయ్య, దేవేందర్, యాదగిరి, కృష్ణ, భాణుశర్మ, శ్రీను, నాయకుడు రామావత్ భాస్కర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మొదలైన పూర్వవైభవం : ఎమ్మెల్యే


జెండాను ఆవిష్కరిస్తున్న వంశీచంద్ రెడ్డి

కడ్తాల్ : కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని వచ్చే ఎన్నికల్లో అధికారంలో రావడం ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం ప్రజల పక్షాన పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కడ్తాల మండలం మక్తమాదారం గ్రామంలో స్థానిక సర్పంచ్‌నర్సింహతో కలిసి బుధవారం ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. గ్రామం నుండి రేక్యతండా వరకు ఉన్న రోడ్డును మరమ్మతు చేయించాలని స్థానికుల ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరగా రెండు, మూడు రోజులు తండాలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్ఎస్‌యుఐ నాయకులకు ఎమ్మెల్యే వాల్‌బాల్‌కిట్‌ను అందజేశారు. టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, సర్పంచ్ నర్సింహ, నాయకులు బాల్‌రాజ్, కృష్ణనాయక్, కృష్ణంరాజు, అజీమ్, ఖదీర్, మల్లేశ్, శ్రీనివాస్, చెన్నయ్య, కృష్ణయ్య, రామకృష్ణ, యాదయ్య, వెంకరమణ, దన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

'మాజీ ఎమ్మెల్యేను విమర్శించడం తగదు'


మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్ : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జి గుర్కా జైపాల్‌యాదవ్‌ను విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు తగదని టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జహంగీర్‌అలీ, మండల అధికార ప్రతినిధి శ్రీశైలం యాదవ్‌లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ జైపాల్ హయాంలో ఏం పనులు జరిగేవో మీకు తెలియదా అని ప్రశ్నించారు. వంశీ ఎమ్మెల్యేగా గెలిచి ఏ ఊరికి ఏమి చేశారో చెప్పా లని, కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లా డాలని హితవు పలికారు. చల్లంపల్లి గ్రామాన్ని ఎమ్మెల్యే దత్తత తీసుకొని ఏమి చేశారని జైపాల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కల్వకుర్తి నియోజక వర్గ ప్రజలకు చేశారని గుర్తు చేశారు. నాయకులు శ్రీశైలం, రామకృష్ణ, రమేశ్ యాదవ్, గణేశ్, పరమేశ్, ఏ.రామకృష్ణ, మహేశ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

బదిలీ అయిన మేనేజర్‌కు సన్మానం



ఆమనగల్లు : ఆమనగల్లు ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ రహేమతూమ్ హైద్రాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో బెంగుళూరు నుంచి సుదర్శన్ రెడ్డి ఆమనగల్లుకు బదిలీ పై వచ్చారు. బుధవారం కొత్త మేనేజర్ సుదర్శన్‌రెడ్డి చార్జీ తీసుకోగా బదిలీ అయిన రహేమతూమ్‌కు స్థానిక నాయకులు, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. బ్యాంక్ మేనేజర్‌గా ఆమె అందించిన సేవలను కొనియాడారు. బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ చలపతిరావు, సిబ్బంది శ్రీనివాసాచారి, షపి, శివయ్య, రాము, చంద్రశేఖర్, ఖాతాదారులు నాయకులు సుండూరు శేఖర్, పూసల సత్యం, కృష్ణయాదవ్, సురేశ్‌నాయక్, మెకానిక్ బాబా, మహెముద్,సంజీవ, సందీప్, శ్రీశైలం ,వాహెద్ తదితరులు ఉన్నారు.

'టీడీపీ నేత అరెస్టు అక్రమం'

యాచారం : విద్యార్థుల సమస్యలపై శాంతియుత ఆందోళనకు మద్దతుగా వచ్చిన టీడీపీ నేత, ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం అక్రమమని యాచారం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి జోగు కృష్ణయ్య విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకోకుండా శాసనసభ్యుడ్ని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిజాం నవాబులా వ్యవహరించడం సరైందికాదన్నారు. సర్కారు తాము చేసిందే వేదమని భావించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

టీఆర్ఎస్ నూతన కమిటీలు

ప్రకటించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి టీఆర్ఎస్ పార్టీ మండల, నగర పంచాయతీ కమిటీలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఆయా మండలాల్లో పార్టీ పదవులకోసం పోటీ ఎక్కువగా ఉండడంతో అందరినీ సమన్వయంచేసి ఈ కమిటీలను ప్రకటించారు. బుధవారం ఇక్కడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధ్యుల పేర్లనును వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడిగా ఎంపల్లి నిరంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి శ్రీనివాస్‌గౌడ్, మంచాల మండల అధ్యక్షుడిగా ఏర్పుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా మారం సురేష్, యాచారం మండల అధ్యక్షుడిగా అచ్చన మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శిగా తలారి మల్లేష్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడిగా కొత్త కిషన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కండాడి బలదేవరెడ్డి, ఇబ్రహీంపట్నం నగర పంచాయతీ అధ్యక్షుడిగా మంచి కంటి రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముజఫర్, పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ అధ్యక్షుడిగా కంచర్ల సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాశం దామోదర్‌ను నియమించినట్లు ఆయన చెప్పారు. పార్టీ అనుబంధ కమిటీలు యువత, మహిళా కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. కాగా ఈ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిచ్చారు. త్వరలోనే టీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీని ప్రకటిస్తారు. పార్టీకోసం కష్టపడే సీనియర్లకు ఇందులో ప్రాధాన్యత కల్పించనున్నారు.


నిరంజన్ రెడ్డి (ఇబ్రహీం పట్నం)


చంద్రయ్య (మంచాల)


మల్లికార్జున్ (యాచారం)


కిషన్‌గౌడ్ (అబ్దుల్లాపూర్ మెట్)


రామచంద్రయ్య ('పట్నం' నగర పంచాయతీ)


ఎస్ ఎన్ రెడ్డి (పెద్దఅంబర్ పేట్ నగర పంచాయతీ)

'గ్రామాభివృద్ధే పాలకవర్గం లక్ష్యం'

అబ్దుల్లాపూర్‌మెట్ : గ్రామాభివృద్ధే పంచాయతీ పాలకవర్గం లక్ష్యం అని కవాడిపల్లి సర్పంచ్ ఇరుగు చిత్తారి అన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎన్నికై 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి కేక్‌కట్ చేసి వార్షికోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీటీసీతో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ చిత్తారి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల, అధికారులు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మరో సంవత్సరంలో సమస్యలు లేని పంచాయతీగా కవాడిపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రంగ యశోధ జంగమయ్యగౌడ్, వార్డు సభ్యులు మూల ఇందిర, సత్తెమ్మ, పెంటమ్మ, యాదమ్మ, ఉడుతల బాలకృష్ణాగౌడ్, ఇరుగు నాగరాజు, సాక్షర భారతి కోఆర్డినేటర్లు అలివేలు, స్వప్నతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

'నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి'

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ బ్లైండ్స్ కాలనీలో చేపడుతున్న మహిళా భవన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ చెర్కు సంగీత ప్రశాంత్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, వేగంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాళ్లు ఉమాదేవి, అంజమ్మ, స్థానికులు శోభారాణి, రాములు, జానాబాయ్ పాల్గొన్నారు.

'జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనమందించాలి'

యాచారం : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విధిగా మధ్యాహ్న భోజనమందించాలని యాచారం మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఆలంపల్లి జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం యాచారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేత సంతకాల సేకరణ ప్రారంభించారు. నిన్నటి వరకు బడిలో ఉండి మధ్యాహ్నం భోజనం చేసి చదివినట్లు గుర్తుంచుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేడు దూర ప్రాంతాల నుంచి కళాశాలకు అర్ధాకలితో వచ్చి చదువుతున్నట్లు చెప్పారు. ఆకలితో చాలా మంది విద్యార్థులు మధ్యాహ్నమే ఇంటికెళుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. కాంటాక్ట్ లెక్చరర్‌లను రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.


జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనమందించాలని యాచారంలో సంతకాల సేకరిస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు

మంచాల : మంచాల మండల పరిధి రంగాపూర్‌లో టీఆర్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగం టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదును బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎండీ.జానీపాష, నవీన్, శివకాంత్, విజయ్, అర్జున్, రమేష్, వినయ్, అఖిల్, మహేష్, లింగం, ఉపేందర్, నగేష్, విక్రమ్ పాల్గొన్నారు.


రంగాపూర్‌లో టీఆర్ఎస్‌వీ సభ్యత్వనమోదు ప్రారంభిస్తున్న నాయకులు

టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఏర్పుల చంద్రయ్య

మంచాల : టీఆర్ఎస్ మంచాల మండల అధ్యక్షుడిగా చిత్తాపూర్ గ్రామానికి చెందిన ఏర్పులచంద్రయ్య నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఆరుట్ల గ్రామానికి చెందిన మారసురేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు వీరికి బుధవారం నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నూతన అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఏర్పుల చంద్రయ్య, మారసురేష్ మాట్లాడుతూ తమకు బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ముఖ్యనేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా టీఆర్ఎస్ నూతన అధ్యక్షప్రధాన కార్యదర్శులకు ఆ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు చిందం రఘుపతి, జానీపాష, బి.చంద్రకాంత్, మంకు వినోద్, చిందం జంగయ్య, మెండు వెంకట్‌రెడ్డి, ఉయ్యాల కృష్ణ, విజయ్, అంతటిరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.


ఏర్పుల చంద్రయ్యను అభినందిస్తున్న టీఆర్ఎస్ నేతలు


మహిళలకు మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కరుణశ్రీ

మొక్కలు నాటి సంరక్షించుకుందాం

కప్పాడు సర్పంచ్ కరుణశ్రీ

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలం కప్పాడు గ్రామంలో బుధవారం సర్పంచ్ బూడిద కరుణశ్రీ ఆధ్వర్యంలో మహిళలకు పెరటి మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు ఇళ్ల ముందు, పెరట్లో పండ్లు, నీడనిచ్చే మొక్కలు నాటుకోవాలని సర్పంచ్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని విరివిగా మొక్కలు నాటి సంరక్షించినప్పుడే పర్యావరణాన్ని కాపాడుకున్నవారమవుతామని అన్నారు. ఒక్క రోజే 2600 మొక్కలు పంపిణీ చేసినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు చంద్రిక, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'బ్యాంకు ఖాతాకు ఆధార్‌కార్డు అనుసంధానం చేసుకోండి'

యాచారం : మండలంలోని వివిధ గ్రామాల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు తమ ఆధార్ కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేసుకోవాలని మండల ఏపీవో కె.నాగభూషణం ఒకప్రకటనలో చెప్పారు. ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద దరఖాస్తు తీసుకొని దానిని బ్యాంకులో అందించాలన్నారు. ఉపాధి డబ్బులు పడే బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డును బ్యాంకు అధికారులు అనుసంధానం చేస్తారని ఆయన చెప్పారు.

కొనసాగుతున్న దీక్షలు

ఇబ్రహీంపట్నం: ఎస్సీ వర్గీకరణకోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో నిరాహారదీక్షలు బుధవారం ఐదవ రోజుకూడా కొనసాగాయి. ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కావలి నర్సింహ, వైసీపీ జిల్లా నాయకుడు మాదగోని జంగయ్యగౌడ్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు., వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కాళ్లజంగయ్య, జోగు మైసయ్య, కొండ్రుప్రవీణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

'నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా గొర్రెల పంపిణీ'

యాచారం : యాచారం మండలం నజ్దిక్‌సింగారం గ్రామంలో యాదవులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం ఉంటుందని మండల పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి చెప్పారు. గొర్రెల పంపిణీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా జరుగుతుందని ఆయన చెప్పారు. 32 యూనిట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

'ఊరంతా హరితవనం కావాలి'

మంచాల : ఇంటింటికీ మొక్కల పెంపకంతో ఊరంతా హరితవనం కావాలని ఆరుట్ల సర్పంచ్ నారియాదయ్య గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం గ్రామంలో మహిళలకు పెరటిమొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయసుధ, గ్రామస్థులు కావలి శ్రీనివాస్, కొంగరవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆరుట్లలో పెరటి మొక్కల పంపిణీ

త్వరలో సంచార పశువైద్య వాహనాలు

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : త్వరలో సంచార పశువైద్య వాహనాలు అందుబాటులోకి రానున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం సచివాలయం నుంచి గొర్రెల అభివృద్ధి పథకం, చేపల విత్తనాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గొర్రెల కొనుగోలు విషయంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. త్వరలో పశువైద్యశాల వాహనాలు అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. జీవాల మేతకై స్టైల్లో గడ్డి 30 శాతం మాత్రమే వేశారని, వంద శాతం గడ్డి పెంచాలని ఆదేశించారు. చేప విత్తనాల కార్యాక్రమాల్లో రెవెన్యూ సిబ్బందిని బాగస్వాములుగా చేయాలని సూచించారు. జిల్లాలో రిజర్వాయర్లను, చేప విత్తనాలను పంపిణీ కేంద్రాలను గుర్తించాలని చెప్పారు. జిల్లాలో చేపల మార్కెట్లకై స్థలాలను గుర్తించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు మాట్లాడుతూ, గొర్రెల కొనుగోలుకై మూడు కొత్త జిల్లాలను కేటాయించటం వల్ల వాటిని సేకరించడంలో కొంత వరకు ఇబ్బందులు తొలగి, ఇప్పటి వరకు 623 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 8 టీములు గొర్రెల సేకరణలో పాల్గొంటున్నందున రోజుకు 60 నుంచి 70 యూనిట్ల కొనుగోలు చేయగలమనే ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో వేయి చెరువుల వరకు ఉన్నట్లు వీటన్నిటిలో ఇబ్రహీంపట్నం పెద్ద చెరువని చెప్పారు. త్వరలో గంగపత్రుల సంఘ సభ్యులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మత్స్యశాఖ ఏడీ రాజారాం, పశుసంవర్ధక శాఖ జేడి నర్సింహ్మారావు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

● తాత్కాలిక మరమత్తులు చేస్తే వినియోగంలోకి

● అధికారులు చొరవ తీసుకోవాలంటున్న స్థానికులు



దయనీయ స్థితిలో సింగిల్ విండో భవనం

ఆమనగల్లు : ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం లక్షల రుపాయలు వెచ్చించి నిర్మించిన అనేక ప్రభుత్వ భవనాలు వినియోగంలో లేక నిరూపయోగంగా మారాయి. వాటిని వినియోగంలోకి తేవడంలో ఎవరు చొరవ చూపడం లేదు. అనేక విద్యా సంస్థలు , కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతుంటే ఉన్న భవనాలను వినియోగించని అధికారుల తీరు విమర్శలకు తావిస్తుంది. ఏళ్ల కాలంగా భవనాలు నిర్వాహణ కొరవడి కొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. మరికొన్నింటిని తాత్కాలిక మరమత్తులు చేస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు కూడ పట్టించుకోకపోవడం విచారకరం. ఆమనగల్లు పట్టణంలో అనేక విలువైన భవనాలు వినియోగంలో లేక కళతప్పాయి. ఆమనగల్లు పట్టణంలోని సాయినగర్ కాలనీలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్ నిరూపయోగంగా పడి బిక్షగాళ్లకు, మూగజీవాలకు అవాసంగా మారింది. దాన్ని కొద్ది మరమత్తులు చేసి ఖాళీ స్థలంలో మరో భవనం నిర్మిస్తే ఎదేని కార్యాలయానికి, పాఠశాలకు వినియోగించడానికి వీలుంది. ఈ కమ్యూనిటి హాల్‌కు లక్షల విలువైన స్థలం ఉంది. దాన్ని అలాగే వదిలేస్తే స్థలం అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉంది. అదేవిదంగా విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఇరిగేషన్ శాఖ భవనం వినియోగించకుండా వదిలేశారు. దీంతో భవనం తలుపులు, కిటికీలు అపహరణకుగురయ్యాయి. ఆ తర్వాత గత ఎనిమిదేళ్ల క్రితం మరో రెండు లక్షల లు వెచ్చించి ప్రహరిగోడ,గేటు నిర్మించి సైతం మళ్లీ వినియోగించకుండా వదిలైశారు. పట్టణంలో ఇరిగేషన్ శాఖకు ఎక్కడ కార్యాలయం కూడ లేదు. దీన్ని మరమత్తులు చేసి వినియోగంలో తేవాలని స్థానికులు కోరుతున్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పాత పశువుల ఆసుపత్రి , పలు గోదాంలు కూడ వినియోగించక శిథిల స్థితికి చేరుకున్నాయి. పశువుల ఆసుపత్రికి సొంతభవనం నిర్మించి పాత భవనాన్ని వినియోగించకుండ వదిలేశారు. స్థానిక అంగడి బజార్‌లో మాంసం మార్కెట్ షెడ్డుకూడ వృథాగా ఉన్నాయి. గుర్రం గుట్ట వద్ద ప్రాథమిక పాఠశాల భవనం , సింగిల్‌విండో భవనం కూడ వినియోగించడ లేదు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో షాదీఖాన కూడ అసంపూర్తి పనులతో వృథాగా మారింది. ఇప్పటికైన ఆయా భవనాలను తాత్కాలిక మరమత్తులు చేసి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

గాడినపడిన మిషన్ కాకతీయ

మూడో విడత పనులకు టెండర్లు పూర్తి

ఉమ్మడిజిల్లాలో 218 చెరువులకు టెండర్లు పూర్తి

9524 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)చెరువుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మిషన్ కాకతీయ పనులకు కొన్ని ఆటంకాలు తొలిగిపోయాయి. మూడో దశ పనులకు సంబంధించి టెండర్లు, అగ్రిమెంట్ల పక్రియ దాదాపు పూర్తయింది. బృహత్తర పథకం కింద చెరువులన్నింటినీ అయిదేళ్లలో పునరుద్ధించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి ఏటా 20శాతం చెరువులను పునరుద్ధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అయిదేళ్లలో ఉమ్మడి జిల్లాలోనిచెరువులన్నింటిలో పూడిక తీసి, మరమ్మత్తులు చేసి పునరుద్ధించేందుకు అయిదేళ్ల ప్రణాళికలను అధికారులు విడుదల చేశారు. అయితే మిషన్ కాకతీయ కింద ఉమ్మడి జిల్లాలో మూడో విడత చేపట్టిన మిషన్ కాకతీయ పనులు జూలై మొదటి వారం వరకు పెద్దగా కదలిక లేని విషయం తెలిసిందే. ఈ ఏడాది చేపట్టిన పనులు వచ్చే ఏడాదికి కూడా పూర్తిఅవుతాయా? లేదా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. వర్షకాలం ఆరంభం కావడంతో పనులు కూడా కొనసాగే పరిస్థితి కనిపించలేదు. పాత పనులకు సంబంధించి నిధుల మంజూరు చేస్తున్నప్పటికీ బిల్లులు చెల్లించే పక్రియలోఆలస్యం జరగడంతో పనులు తరుచూ నిలిచిపోతున్నాయి. దీంతో అనేక చోట్ల పూడికతీత పనులు ఏడాదిన్నరకుపైగా కొన సాగుతున్నాయి. మిషన్ కాకతీయకు సంబంధించి బిల్లులు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఈ కారణంగానే మూడో విడత టెండర్లు పక్రియ సకాలంలో ప్రారంభం కాలేదు. పాత బిల్లులు భారీగా పెండింగ్ పడడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త పనులు చేపడతామని మెండికేశారు. దీంతో పనులు మూడు, నాలుగు నెలలు ఆలస్యంగా మొదలయ్యాయి. ప్రభుత్వం ఇటీవల దశలవారీగా బిల్లులు క్లియర్ చేయడంతో కాంట్రాక్టర్లు కొత్త పనులు చేపట్టారు. ఈ ప్రాభవం మూడో విడత పనులపై పడింది. కొన్ని ప్రాంతాల్లో టెండర్లు పక్రియ జూలై మొదటి వారం వరకు ప్రారంభం కాలేదు.అయితే గడిచిన 20 రోజులుగా పనులు వేగవంతమయ్యాయి. మూడో విడత ప్రభుత్వం మంజూరు చేసిన చెరువుల్లో 90శాతానికి పైగా చెరువులకు టెండర్లు పక్రియ పూర్తికావడమే కాక అగ్రిమెంట్లు కూడా పూర్తయ్యాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో 250 చెరువులకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించగా ఇందులో 218 చెరువులకు సాంకేతిక అనుమతులు మంజూరయ్యాయి. వీటి కోసం రూ.27.23 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 218 చెరువులకు టెండర్లు పూర్తిచేయగా 196 చెరువులకు సంబంధించి అగ్రిమెంట్లు పూర్తయ్యాయి. ఇందులో రంగారెడ్డిజిల్లాలో 224 చెరువుల మరమ్మత్తులు చేయాలని నిర్ణయించగా వీటిలో 201 చెరువులకు సాంకేతిక అనుమతులు లభించాయి. ఈ చెరువుల మరమ్మత్తులకు 25.16 కోట్లు మంజూరు చేశారు. సాంకేతిక అనుమతులు లభించిన 201 చెరువులకు టెండర్లు పూర్తి చేశారు. డివిజన్ స్థాయిలో 194 చెరువులకు, సర్కిల్ స్థాయిలో ఏడు చెరువులకు కలిపి 201 చెరువులకు టెండర్లు పూర్తి అయ్యాయి.. వీటిలో 181 చెరువుల పనులు చేపట్టేందుకు అగ్రిమెంట్లు కూడా పూర్తయ్యాయి. అలాగే మేడ్చల్ జిల్లాలో 26 చెరువులకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించగా ఇందులో 17 చెరువులకు సాంకేతిక అనుమతులు వచ్చాయి. వీటి కోసం రూ. 2.07 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. సాంకేతిక అనుమతులు లభించిన 17 చెరువులకు టెండర్లు పూర్తికాగా . వీటిలో 15 చెరువులకు అగ్రిమెంట్లు పూర్తయ్యాయి. నాణ్యత లేకుండా అనేక చోట్ల పనులు కొనసాగాయి. తూతు మంత్రంగా పనులు చేపట్టి మమ అనిపించారు. రెండో దశ చేపట్టిన పనులు అంటే 2015-16 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు నత్తనడకనే సాగుతున్నాయి. రెండో విడత ఉమ్మడి జిల్లాలో 718 పనులు చేపట్టగా ఇందులో ఇప్పటి వరకు 267 పనులు మాత్రమే పూర్తయ్యాయి.

7510 ఎకరాల ఆయకట్టుకి ప్రయోజనం

జిల్లాలో మూడో విడత మిషన్ కాకతీయ పనులు చేపట్టిన 218 చెరువుల మరమ్మత్తులు పూర్తయితే 7510 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. ఇందులో ఇబ్రహీంపట్నం డివిజన్‌లో 3089 ఎకరాలు, శంషాబాద్ డివిజన్‌లో 1572 ఎకరాలు, చేవెళ్ల డివిజన్‌లో 563 ఎకరాలు, షాద్‌నగర్ డివిజన్‌లో 817 ఎకరాలు భూములకు సాగునీరు అందనుంది. అలాగే మేడ్చల్ జిల్లాలో మూడో విడత చేపడుతున్న మిషన్ కాకతీయ పనుల వల్ల 2014 ఎకరాలకు సాగునీరు అందనుంది.

సమ్మెకు సన్నద్ధం

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్

త్వరలో ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ సమ్మె నోటీసు

సమ్మె చేపడితే.. కొన్ని మోడల్ స్కూళ్లు మూత



మోడల్ స్కూల్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : తెలంగాణ మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లు ఇక సమ్మెబాట పట్టనున్నారు. ఇందుకు సంబంధించి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత కొన్నాళ్లుగా వారి సమస్యల సాధనకై ఉద్యమిస్తున్నారు. తెలంగాణ సర్కార్ వారి సమస్యలను పట్టించుకోకపోవటంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టేందుకు నిర్ణయించారు. వారం రోజుల్లో సమ్మెనోటీసు అందించేందుకు ముందుకు సాగుతున్నారు. ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లు సమ్మెకు దిగితే... జిల్లాలో చాల వరకు మోడల్ స్కూళ్లు మూత పడేందుకు అవకాశముంది. రాష్ట్ర వ్యాప్తంగా 192 తెలంగాణ మోడల్ స్కూళ్లు ఉండగా రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, శంషాబాద్, కందుకూరు, మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, శంకర్‌పల్లి, షాబాద్, మహేశ్వరంలో మోడల్ స్కూళ్లున్నాయి. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు కొనసాగుతున్నాయి. ఒక్కో మోడల్ స్కూల్లో సుమారు 10-15 మంది వరకు ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు. శంకర్‌పల్లి, షాబాద్, మహేశ్వరం సూళ్ల ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్ల ద్వారా కొనసాగుతోన్నాయి. వీరికి గంటకు రూ.75 చెల్లిస్తున్నారు. గత నాలుగేళ్లుగా నెలకు 7500 చొప్పున జీతం పొందుతున్నారు. పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వటం లేదని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9-30 గంటల నుంచి సాయంత్రం 4-45 గంటల వరకు లీజర్ పీరియడ్ లేకుండా ఎనమిది పీరియడ్లు బోధన సాగిస్తున్నట్లు పేర్కొంటున్నారు. అలాగే అదనంగా ఉదయం 8-30 గంటల నుంచి 9-30 గంటల వరకు అదనపు తరగతులు, సాయంత్రం 4-45 నుంచి 6-00 గంటల వరకు ప్రత్యేక క్లాసులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6-8 తరగతులకు టీజీటీ, 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు పీజీటీలుగా విద్యాబోధన సాగిస్తున్నారు. రెగ్యులర్ టీచర్‌తో సమానంగా విధులు నిర్వహిస్తున్నామని తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం అంగన్‌వాడి టీచర్లకు రూ. 10500 వేతనం ఇస్తున్నారని, గురుకుల రెసిడెన్షియల్ సొసైటీలో టీచర్లకు రూ.18-21 వేలు ఇస్తున్నారని తెలిపారు. తమకు మాత్రం వేతనం చాల తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. జీవో నెంబర్ 14 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సీఎల్ 22 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మూడు రోజులుగా పెన్‌డౌన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, డీఈవో సత్యనారాయణకు వినతి పత్రాలు సమర్పించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలను వారంలోగా పరిష్కరించకుంటే సమ్మెకు దిగాల్సి ఉంటుందని తెలంగాణ మోడల్ స్కూల్ రాష్ట్ర నాయకులు హెచ్చరించారు.

సమ్మె తప్పదు..



సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు. గత 15 రోజులుగా ఉద్యమిస్తున్నా.. ప్రభుత్వ నుంచి ఎలాంటి స్పందన లేదు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా అధికారుల్లో చలనం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాలే. ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్ల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదు.

ఆంజనేయులు,
ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

సమాన వేతనం ఇవ్వాలి..



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. లీజర్ పీరియడ్ లేకుండా పనిచేస్తున్నారు. మా జీతాలు అంగన్‌వాడీల కంటే అధ్వానంగా ఉన్నాం

శ్రీనివాస్‌గౌడ్, మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకుడు

వేతనాలు పెంచాలి..



మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లకు వేతనాలు పెంచాలి. ప్రస్తుతం ఇస్తున్న జీతం దేనికి సరిపోవటం లేదు. ఇచ్చే రూ. 7500 జీతంలో నెలసరి రవాణాచార్జీలకే రెండు వేలు పోతున్నాయి. ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించాలి.

స్వప్న, మోడల్ స్కూల్ టీచర్

వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా రియాస్ హుసేన్

శంషాబాద్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రియాద్ హుసేన్‌ను నియమించినట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అక్రంఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకం పట్ల రియాస్ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ఉచిత సీఆర్‌డీహెచ్ స్కానింగ్ పరీక్షలు

శంషాబాద్ : మండలకేంద్రం శంషాబాద్‌లోని రాళ్లగూడ ప్రభుత్వ ప్రైమరీపాఠశాల విద్యార్థులకు బుధవారం గాయత్రి ఆసుపత్రి ఆధ్వ ర్యంతో విద్యార్థులకు ఉచితంగా గుండెకు సంబంధించిన స్కానింగ్‌లు చేశారు. 5నుంచి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించనట్లు పాఠశాల ఉపాధ్యాయులు ఇమ్మాన్యుల్, రాధాకృష్ణ, జ్యోతి అర్నాల్డ్ తెలిపారు.

టీఆర్ఎస్ మండల యువజన విభాగం

అధ్యక్ష పదవి ఎవరిదో?


రాఘవేందర్‌రెడ్డి


రాజునాయక్

మహేశ్వరం : మహేశ్వరం మండలం టీఆర్ఎస్ యువజనవిభాగం అధ్యక్ష పదవి కోసం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి వద్ద ఆశావహుల ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి ఎన్నిక పూర్తయి దాదాపు మూడు నెలలు పూర్తి కావొస్తుంది. యువజన విభాగం అధ్యక్ష పదవి కోసం పోటీ తీవ్రంగా ఉండడంతో ఆ ఎన్నిక వాయిదా పడింది. ఐతే అన్ని మండలాల్లో పార్టీ అనుబంధ సంస్థల కమిటీలను పూర్తి చేసి టీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ గట్టి ఆదేశాలు జారీ చేయడంతో మహేశ్వరంలో మిగిలిఉన్న యువజన విభాగం అధ్యక్ష పదవిని వెంటనే ఎంపిక చేయాలని ఎమ్మెల్యే నిర్ణయించారు. దీంతో వారంరోజులుగా మండలంలోని టీఆర్ఎస్‌లో ఉన్న యువకుల్లో మండల యువజన విభాగం అధ్యక్ష పదవిపై ఆశలు పెంచుకున్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న ఆంగోత్ రాజునాయక్, ఎమ్మెల్యే తీగల టీడీపీలో ఉన్నప్పటి నుంచి వెన్నంటి ఉన్న మర్యాద రాఘవేందర్ రెడ్డి టీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్ష పదవిని దక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. రాజునాయక్, రాఘవేందర్‌రెడ్డితోపాటు రావిరాల గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డి కూడా ఈ పదవికోసం పోటీపడుతున్నట్లు తెలిసింది. ముగ్గురిలో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై ఎమ్మెల్యే సీనియర్ నాయకులతో సంప్రదింపులు చేస్తున్నారు. రేసులో ముగ్గురు ఉన్నా.. అందులో రాజునాయక్, రాఘవేందర్‌రెడ్డిల మధ్యే గట్టి పోటీ ఉంది. చివరికి ఎవరిని యువజన విభాగం అధ్యక్షుడి పదవి వరిస్తుందో చూడాలి మరి.

ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తే ఊరుకునేది లేదు

మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గకేంద్రంలో ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు కందుకూరు మండలానికి తరలివెళ్లడాన్ని అడ్డుకునేందుకు మహేశ్వరం మండలపరిధిలోని అన్నిపార్టీల ఎంపీటీసీలు, సర్పంచులు సిద్ధం కావాలని బుధవారం మహేశ్వరం మండలకేంద్రంలోగల అతిథిగృహంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. ఎంపీపీ స్నేహాసురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 1982లో పంచాయతీ సమితిగా ఉన్న మహేశ్వరం తదనంతరం అసెంబ్లీ కేంద్రంగా ఏర్పడిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విశాలమైన స్థలం ఉండగా.. ఇక్కడ కార్యాలయాలు ఏర్పాటు చేయకుండా కందుకూరు మండలానికి తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న కార్యాలయాలను కూడా కందుకూరుకు తరలించే కుట్రలు జరుగుతున్నందున అన్ని రాజకీయపార్టీలు, ప్రజాప్రతినిధులు ఏకమై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఇప్పటికే ఆర్డీవో కార్యాలయం, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో డీఈ కార్యాలయాలు కందుకూరుకు వెళ్లినా ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పట్టించుకోవడంలేదన్నారు. మండల నాయకులు పట్టించుకోకుంటే మిగిలినవి కూడా కందుకూరుకే వెళ్లి మహేశ్వరం కేవలం మండలకేంద్రానికే పరిమితమయ్యే ప్రమాదం ఉందన్నారు. మహేశ్వరం మండలానికి చెందిన అన్నిరాజకీయ పార్టీల అధ్యక్షులు హన్మగళ్ళ చంద్రయ్య(టీఆర్ఎస్), ఎం.శివమూర్తి(కాంగ్రెస్), పోతర్ల సుదర్శన్‌యాదవ్(బీజేపీ), కటికెల శ్రీహరి ముదిరాజ్(బీఎస్పీ), అలువాల రవికుమార్(సీపీఎం), టీడీపీ పార్టీల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు సమావేశమై మహేశ్వరం నుంచి ఒక్క కార్యాలయాన్ని కూడా కందుకూరుకు పోనివ్వొద్దని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఈశ్వర్‌నాయక్, వైస్ ఎంపీపీ ముగపాటి స్వప్ననవీన్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీశైలం, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్యయాదవ్, నాయకులు ఎం.నవీన్, మహేశ్వరం సర్పంచ్ ఎస్. ఆనందం, కె. రాములు, ఎం. రాజేష్, టి.నాగేశ్వర్, ఆర్. రాజు, అశోక్, రవి, ఎ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నేతలు


మహేశ్వరంలో సమావేశమైన అఖిలపక్ష నాయకులు

వర్గీకరణ సాధించే వరకూ ఉద్యమం..

ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బక్కని రవిమాదిగ

మహేశ్వరం : ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు తప్ప ఎస్సీ వర్గీకరణ బిల్లును మాత్రం పార్లమెంటులో అమలు చేయలేకపోతున్నారని, వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాలను ఆపేది లేదని ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధికారప్రతినిది బక్కని రవి మాదిగ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష రెండోరోజైన బుధవారం కొనసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడిని పెంచాలన్నారు. మోదీ ప్రభుత్వం వర్గీకరణపై నోరు మెదపడంలేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి రాగంటి సత్యం, నాయకులు రావుగళ్ళ బాబు, రాకేష్, గణేష్, ప్రశాంత్, జంగయ్య, గణేష్, మనోహర్, సందీప్, యాదగిరి, శ్రీకాంత్, పవన్, ప్రవీణ్ భుజేందర్ పాల్గొన్నారు.


దీక్షలో మాట్లాడుతున్న బక్కని రవి


సంఘీభావం తెలుపుతున్న సర్పంచ్

దీక్షకు సర్పంచ్ సంఘీభావం

శంషాబాద్‌రూరల్ : వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని రెండురోజులుగా శంషాబాద్ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలేనిరహార దీక్ష చేపడుతున్నారు. మంగళవారం తొండుపల్లి సర్పంచ్ బక్క రత్నం, ఆల్‌ఇండియా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేత మీసాల లక్ష్మినివాస్ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. మందకృష్ణమాదిగ ఎన్నో ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్నా తెలుగు రాష్ట్రాల సీఎంలు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మద్దిలేటి మాదిగ, శంకరరావు మాదిగ, పెద్ద నర్సింహా, చిన్న నర్సింహా, చెన్నకేశవులు, దశరథ్ సిద్దులు, శివస్వామి, యాదగిరి పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ నిర్వహణ చేపట్టాలని వినతి

కందుకూరు : మండలపరిధిలోని లేమూరు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మించిన తాగునీటి వాటర్‌ఫిల్టర్ నిర్వహణ చేపట్టాలని జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, ఈవోపీఆర్డీ రంగాచారికి గ్రామస్థులు వినతి పత్రం ఇచ్చారు. బుధవారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఢిల్లీ శ్రీధర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా మాట్లాడారు. గత చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి నిధుల నుంచి లేమూరులో శుద్ధినీటి సరఫరా చేయడానికి రూ.5లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటితో వాటర్‌ఫిల్టర్ ప్లాంట్‌ను నిర్మించినప్పటికీ నీరు శుద్ధి కావడం లేదన్నారు. ఈ విషయంపై సర్పంచ్ ఢిల్లీ గణేష్‌కు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా మండలస్థాయి అధికారులు కల్పించుకొని వాటర్‌ఫిల్టర్ నిర్వహణ చేపట్టెల చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు గ్యారల వీరేషం, మాజీ సర్పంచ్ మంచాల యాదయ్య పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న నాయకులు

భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

కందుకూరు : గ్రామాల్లో మిగిలి ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తహసీల్దార్ పి.క్రిష్ణకుమార్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని మాదాపురం, తిమ్మాపురం, లేమూరు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడారు. రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి మండల రెవెన్యూ కార్యాలయంలో పనులు చేపడుతున్నప్పటికీ, అక్కడక్కడ మిగిలిపోయిన వాటిని గ్రామాల్లోనే పరిష్కరించడానికి ప్రభుత్వం సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా రెండోరోజు మూడు గ్రామాల్లో విరాసత్ కొరకు 6 ఆర్జీలు వచ్చాయని, వాటిని అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. మూడు ఆర్జీలు ఆన్‌లైన్ పహాణీలో సమస్యలు ఉన్నట్లు, మరో 4 ఆర్జీలు ఇతర సమస్యలపై వచ్చాయన్నారు. కాగా తిమ్మాపురం గ్రామంలోని 38 సర్వేనెంబర్‌లో ఎకరం భూమిని గుర్తించాలని అందులో రాష్ట్ర ప్రభుత్వం 32/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయనున్నట్లు ఆ గ్రామ ఎంపీటీసీ వట్నాల ఈశ్వర్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పి.బిక్షపతిలు తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఢిల్లీ గణేష్, జంగారెడ్డి, ఆర్ఐ జంగయ్య, వీఆర్‌వోలు క్రిష్ణ, రమేష్‌బాబు, గణేష్, సుధాకర్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.


విరాసత్ ప్రొసీడింగ్‌ను అందిస్తున్న తహసీల్దార్

'సమస్యల పరిష్కారంలో సర్కార్ విఫలం'

మహేశ్వరం : తెలంగాణ సర్కార్ విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రయాదగిరి అన్నారు. బుధవారం మండలపరిధిలోని తుక్కుగూడలోగల విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయివేటు కళాశాలలు, పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అధికఫీజుల వసూళ్ళతోపాటు విద్యాసామగ్రిని ఇష్టానుసారంగా విక్రయిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రయివేటు పాఠశాలల్లో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయకతప్పదని ఆయన హెచ్చరించారు.


కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

విజ్ఞాన్ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

తుక్కుగూడ విజ్ఞాన్ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ కమిటీ కార్యదర్శిగా అనిల్‌కుమార్, అధ్యక్షుడిగా సునీల్, ఉపాధ్యక్షులుగా రాహుల్, రాకేష్, ప్రచారకార్యదర్శిగా శంకర్, సహాయ కార్యదర్శిగా వినయ్ తదితరులను ఎంపిక చేశారు.



ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ జేఏసీ ఢిల్లీలో నిర్వహించిన ధర్నాలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెడమర్తి రవితోపాటు తాము పాల్గొన్నామని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, మల్లేష్‌లు పాల్గొన్నారు. - **శంషాబాద్**

వాడివేడీగా మండల సమావేశం

కొందుర్గు: ఎంపీటీసీ సభ్యుల నిరసన, కాంగ్రెస్, టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పరస్పర తీవ్ర వాగ్వాదాలతో మండల సమావేశం వాడివేడిగా సాగింది. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో ఎంపీపీ ఆవుల గాయత్రి అధ్యక్షతన కొందుర్గు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తమకు విధులు, నిధులు ప్రభుత్వం కేటాయించకపోవడం పట్ల నిరసనగా ఎంపీటీసీ సభ్యులు సమావేశ మందిరంలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారం యాదమ్మపెంటయ్య, జడ్పీటీసీ సభ్యురాలు బంగారు స్వరూప, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్, రామకృష్ణ, జంగమ్మ, మాణమ్మ, గోపాల్, రమేష్, సర్పంచులు, ఎంపీడీవో యాదయ్య, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతా

జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్, తిమ్మాపూర్

కొత్తూర్: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో స్థానిక గ్రామపంచాయతీలు ముఖ్య పాత్ర పోషిస్తుంటాయి. తిమ్మాపూర్‌ను ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అంటున్న.. సర్పంచ్ ఏనుగు జనార్ధన్‌రెడ్డితో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్ర: గడిచిన రెండున్నర ఏళ్లలో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టారు?

జ: సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాలు, వీధి లైట్లు, అంగన్‌వాడీ భవన నిర్మాణం, వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేశాం.

ప్ర: అభివృద్ధికి ఎన్ని నిధులు ఉపయోగించారు?

జ: దాదాపు 60లక్షల గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేశాం.

ప్ర: అభివృద్ధికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చారా?

జ: డ్యూరోలైను, హెచ్‌సీఎల్, ఓసీవీ పరిశ్రమలకు చెందిన పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి హైమాస్ట్ లైట్లు, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మింపజేశారు.

జాగృతి కమిటీ ఎన్నిక

కేశంపేట: మండల పరిధిలోని కొత్తపేట గ్రామ జాగృతి కమిటీని బుధవారం జాగృతి నియోజకవర్గ కన్వీనర్ గడ్డం సత్యనారాయణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సంతోష్‌కుమార్, యూత్ కన్వీనర్‌గా పసుల నరేష్‌యాదవ్, మహిళా కన్వీనర్‌గా చక్కరి జ్యోతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జాగృతి మండల కోకన్వీనర్ శ్రీకాంత్, టీజేఎఫ్ నాయకుడు ఉదయ్ బాలాజీ, మండల కోఆప్షన్ సభ్యుడు జనార్ధన్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, మల్లేష్‌యాదవ్, రాజు, దశరథ, రామయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో..
మాదిగ జేఏసీ నాయకులు

షాద్‌నగర్‌టౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బుధవారం తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి నేతృత్వంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పాటు షాద్‌నగర్ ప్రాంతం నుంచి పెద్దఎత్తున తరలివెళ్లిన మాదిగలు పాల్గొన్నట్లు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామగళ్ల సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ధర్నాలో నాయకులు సదానందం, అమరేందర్, జాంగారి రవి, బాల్‌రాజ్, జగన్, సురేష్, దర్శన్ పాల్గొన్నట్లు వివరించారు.

చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహార పంపిణీ
- తల్లులు ముర్రు పాలు ఇవ్వాలి
- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కేశంపేట: నేటి చిన్నారులే రేపటి భావి భారత పౌరులని, వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని సంగెం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలకు ముర్రు పాటు పట్టించాలని సూచించారు. ఆవు పాలకన్నా చిన్నారులకు అమ్మపాలే శ్రేష్ఠమని ఆయన తెలిపారు. నేటి ఆధునిక మహిళలు సౌందర్యం కోసం చిన్నారులకు పాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలోనే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు తల్లిపాల విశిష్ఠతను వివరిస్తూ గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్. మురళీధర్‌రెడ్డి, ఎంపీటీసీ యాదగిరి, ఎంపీడీవో పద్మజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఇంచార్జి ఎంఈవో మనోహర్, టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణయాదవ్, వేణుగోపాలచారి, శేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు జయమ్మ పాల్గొన్నారు.

‘నిధుల మంజూరుకు ప్రతిపాదనలు’

కొందుర్గు: ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాల కోసం 850 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే కేవలం 205 కోట్ల మంజూరయ్యాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కొందుర్గు మండలంలోని పర్వతాపూర్, శ్రీరంగాపూర్, చెర్కుపల్లి, విశ్వనాథ్‌పూర్, గంగన్నగూడెం గ్రామాలకు బీటీ రోడ్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాదమ్మపెంటయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్‌పటేల్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఫయిమోద్దిన్, బంధులాల్, రామకృష్ణ, దూలయ్య, ముస్తాఫా, లియాకత్ అలీ, రమేష్ నాయక్, ఎంపీడీవో యాదయ్య, తహసీల్దార్ ప్రమీలరాణి పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

చికిత్స కోసం రూ.3 లక్షలు మంజూరు

- ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే



తల్లిదండ్రులతో ప్రణవ్ ధ్యాన్‌చంద్ (ఫైల్)

కేశంపేట: మండల పరిధిలోని వేముల్‌నర్వ గ్రామానికి చెందిన స్వాతి, శ్రీనివాస్ దంపతుల కుమారుడు ప్రణవ్ ధ్యాన్‌చంద్ బోన్‌మ్యారోతో బాధపడుతున్న వార్తా కథనాన్ని మార్చి 20న ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు అంటూ ఆంధ్రజ్యోతి దినపత్రికలో శీర్షిక వెలువడింది. దీనికి స్పందించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అతనికి ప్రభుత్వం తరుపున చికిత్స చేసేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 3లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఇందుకు గాను గతనెల 28న ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వెల్లూరులో సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు బాలుడిని పంపించనున్నారు. బాలుడికి వైద్య ఖర్చులకు డబ్బులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, గ్రామ సర్పంచ్ శరత్‌చంద్ర, ఎంపీటీసీ పొరండ్ల చంద్రయ్య, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, వర్కాల లక్ష్మీనారాయణగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

5న విద్యార్థులకు అభినందన సభ

షాద్‌నగర్‌టౌన్: గణిత ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి 2017 పరీక్షా ఫలితాల్లో గణితంలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 2.00 గంటలకు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు గణిత ఫోరం షాద్‌నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ. నర్సింహ్మా, గణేష్‌కుమార్‌లు తెలిపారు. డివిజన్‌లోని ఆయా ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అభినందన సభకు హాజరు కావాలని వారు కోరారు.

మహిళ ఆత్మహత్య

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిషన్‌నగర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ(40) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగినట్లు పేర్కొన్నారు. చికిత్స నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి అన్న నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రాగటి సత్యం



నిరహారదీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

కొత్తూర్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకలు నిరహారదీక్షలు ప్రారంభించారు. నిరహారదీక్షకు హాజరైన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి, మూడు సంవత్సరాలు కావస్తున్నా.. వర్గీకరణకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెంటనే చట్టబద్ధతకు బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి రాచమళ్ల చిట్టిబాబు, మండల శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు జనార్ధన్, రవి, అనిల్, మహిళలు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో...

షాద్‌నగర్ రూరల్: ప్రస్తుత శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం రెండవ రోజుకు చేరినట్లు ఎమ్మార్పీఎస్ ఫరూఖ్‌నగర్ మండల ఇంచార్జి బుర్ర రాంచంద్రయ్య మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలో అంబేడ్కర్ కాలనీకి చెందిన మహిళలు కూర్చున్నారు. కార్యక్రమంలో నాయకులు పెంటనోళ్ల నర్సింలు, శారద, తుప్పుడు నర్సింహ్మా, ఇప్పలపల్లి దర్శన్, లింగారం నర్సింలు, చెన్నమ్మ, ఇటిక్యాల రాజు, నీలమ్మ, బాలమ్మ, జ్యోతి తదితరలు పాల్గొన్నారు.

నవీన్ ఆరోపణలు అవాస్తవం

- టీఆర్ఎస్ నాయకుడు వీర్లపల్లి శంకర్

నందిగామ: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్పీ వైస్‌ఛైర్మన్ నవీన్ కుమార్‌రెడ్డి తనపై చేసిన ఆరోపణలు అవాస్తమని సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు వీర్లపల్లి శంకర్ శంషాబాద్ డీసీపీకి బుధవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నందిగామ మండలం మామిడిపల్లి గ్రామపంచాయతీలోని మొదళ్లగూడ గ్రామానికి చెందిన సిద్ధేశ్వర్ అనే యువకుడిపై దాడి జరిగిన సంఘటనలో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. నవీన్‌రెడ్డిపై వచ్చిన ఆరోపణలు ఎదుర్కోలేక తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని పేర్కొన్నారు. తనపై చేసిన ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

‘దాతల సేవలు మరువలేనివి’


కేశంపేట: సమాజంలో దాతల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. అమెరికాలో ఉంటున్న సంగెం గ్రామానికి చెందిన సుమాల్య కుమారుడు శ్రావణ్‌రెడ్డి సహకారంతో బుధవారం మండల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పలకలు, సంగెం గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠశాలల్లో పలకలు, నోటు పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, ఎంపీటీసీ యాదగిరి, ఇంచార్జి ఎంఈవో మనోహర్, ఎంపీడీవో పద్మజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, యూసూఫ్, నాయకులు వేణుగోపాలచారి, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.



నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

టార్గెట్ 15

- స్వచ్ఛ మునిసిపాలిటీలుగా తీర్చిదిద్దే బాధ్యత
- లక్ష్యం చేరువలో వికారాబాద్ మునిసిపాలిటీ
- 90శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి
- తాండూరు మునిసిపాలిటీలో 64 శాతం
- లక్ష్యం చేరుకోని కమిషనర్లపై చర్యలు
- మునిసిపల్ పరిధిలో బహిర్భూమికి వెళితే రూ.500 జరిమానా.. రేషన్‌కార్డు రద్దు


వికారాబాద్ పట్టణం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలను స్వచ్ఛ మునిసిపాలిటీలుగా తీర్చిదిద్దేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ-ఓడీఎఫ్) పట్టణాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. మునిసిపాలిటీల పరిధిలో నివసించే ప్రజలందరి ఇళ్లల్లో మరుగుదొడ్డి నిర్మాణం తప్పనిసరిగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫలితంగా ఎవరూ బహిర్భూమికి వెళ్లకుండా తమ ఇంట్లో నిర్మించిన మరుగుదొడ్డిని ఆ కుటుంబ తప్పనిసరిగా వినియోగించుకునేలా చూడాలనేది ప్రభుత్వ సంకల్పం. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మాణంతో స్వచ్ఛ మునిసిపాలిటీలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. ఆగస్టు 15వ తేదీ నాటికి జిల్లాలోని వికారాబాద్, తాండూరు మునిసిపాలిటీలను స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నం కొనసాగుతోంది.

వికారాబాద్ మునిసిపల్ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి మొత్తం 3,372 దరఖాస్తులు రాగా, వాటిలో 2,047 దరఖాస్తులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అర్హత కలిగినవిగా గుర్తించారు. 2,047 మరుగుదొడ్లలో ఇప్పటివరకు 1,957 మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మిగతా 90 మరుగుదొడ్ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయ్యేలా మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మూడు రోజుల్లోగా ఈ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసి స్వచ్ఛ వికారాబాద్‌గా ప్రభుత్వంతో ప్రకటన చేయించాలని పట్టుదలతో మునిసిపల్ యంత్రాంగం పట్టుదలతో ఉంది.

ఇదిలా ఉంటే, తాండూరు మునిసిపల్ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 2,100 దరఖాస్తులు రాగా, వాటిలో 1,350 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించారు. 1,350 మరుగుదొడ్లు నిర్మించాల్సిన లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 862 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. 262 మరుగుదొడ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉండగా, 226 మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛ మునిసిపాలిటీ లక్ష్యం చేరుకోవాలంటే మరో మూడు వారాల గడువు మాత్రమే మిగిలింది. యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం చేపడితే తప్ప లక్ష్యం నెరవేరని పరిస్థితి. మరుగుదొడ్ల నిర్మాణానికి ఇసుక ప్రధాన అడ్డంకిగా మారింది. ఇసుక లభించక కొందరు మరుగుదొడ్ల నిర్మాణానికి దూరంగా ఉన్నారు. లక్ష్యం చేరుకోని మునిసిపల్ కమిషనర్లపైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.

బహిర్భూమికి వెళితే రూ.500 జరిమానా.. రేషన్‌కార్డు రద్దు

ఇదిలా ఉంటే, స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్డి లేని ప్రతి కుటుంబం ఆగస్టు ఒకటో తేదీలోగా నిర్మించుకోవాలని స్పష్టం చేసింది. ఆగస్టు 15వ తేదీన అన్ని మునిసిపాలిటీలను స్వచ్ఛ మునిసిపాలిటీలుగా ప్రకటించాలని లక్ష్యం నిర్దేశించుకున్న ప్రభుత్వం ఆ తరువాత ఎవరైనా మునిసిపల్ పరిధిలో బహిర్భూమికి వెళితే రూ.500 జరిమానా విధించడంతోపాటు ఆ కుటుంబం రేషన్‌కార్డు రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మునిసిపల్ పరిధిలో బహిర్భూమికి వెళ్లే స్థలాలను హాట్‌స్పాట్‌గా గుర్తించనున్నారు. ఆ స్థలాల్లో బహిర్భూమి నిషేధమని మునిసిపల్ అధికారులు బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. అయినా బహిర్భూమికి వెళ్లడం మానుకోకపోతే ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది.

తట్టు, రుబెల్లా ప్రాణాంతకం

వ్యాధిని అరికట్టేందుకు 17 నుంచి 23 వరకు ఎంఆర్ టీకాలు






అనంతగిరి/కరన్‌కోట : తట్టు, రుబెల్లా వ్యాధులు చిన్నారుల్లో వచ్చేవి. ఇవి చాలా ప్రమాదకరమైనవి అని చెప్పవచ్చు. ఈ వ్యాధి బారినపడి వేల సంఖ్యలో చిన్నారులు మృతి చెందుతుంటారు. వ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు వ్యాధులకు కలిపి ఎంఆర్ టీకాలను ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు చిన్నారులకు వేయనున్నారు. తట్టు వ్యాధి అనేది ప్రాణాంతకమైన వ్యాధి. చిన్నారుల్లోని వైకల్యాలకు మరణాలకు ఇది ప్రధాన కారణంగా తయారైంది. ఇది అంటువ్యాధి. సోకిన వ్యక్తి దగ్గడం, తుమ్మడం ద్వారా ఇది వ్యాపిస్తుంది. ఈ వ్యాధి ద్వారా న్యుమోనియా, డయేరియా మెదడు వ్యాధులు కలిగేలా చేస్తుంది. ఇక రుబెల్లా వ్యాధి, గర్భిణిలకు వ్యాధి సోకడం మూలంగా గర్భంలోని శిశువుకు సోకవచ్చు. ఈ వ్యాధి సోకిన గర్భిణిలకు జన్మించిన పిల్లలు అంగవైకల్యంతో జన్మిస్తారు. కళ్లు, చెవులు, మెదడు, గుండె సంబంధిత వ్యాధులను దీర్ఘకాలికంగా కలుగుచేసే ప్రమాదం ఉంటుంది. ఈ వ్యాధుల బారినపడి ఏటా దేశవ్యాప్తంగా యాభైవేల చిన్నారులు మృతి చెందుతున్నారు.

తట్టు, రుబెల్లా లక్షణాలు

తట్టు వ్యాధి సోకిన చిన్నారులు వ్యాధి సోకిన రెండు వారాలకు జ్వరం వస్తుంది. తరువాత చిన్నారుల శరీరంపై దద్దుర్లు ఏర్పడతాయి. దగ్గురావడం ముక్కులోంచి నీరు కారడం, కళ్లు ఎర్రబడటం ద్వారా ఈ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. రుబెల్లా వ్యాది గర్భిణిలకు తొలి దశలో ఈ వైరస్ సోకితే ఆమె ద్వారా గర్భంలో ఉన్న శిశువుకు సంక్రమిస్తుంది. గర్భం కోల్పోవడం, మృతశిశువు జన్మించడం, తీవ్రమైన జనన లోపాలతో శిశువులు జన్మిస్తారు. గుండె, చెవులు, మెదడు, లోపాలు ఏర్పడతాయి.



వ్యాధి నివారణకు ఎంఆర్ టీకా..

ఈ వ్యాధిని అరికట్టేందుకు ముందు జాగ్రత్తగా ఎంఆర్ అనే టీకాను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒకేరోజు పాఠశాలలోని విద్యార్థులకు ఈ టీకాను వేసేందుకు వైద్యశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. తొమ్మిది నెలల నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అంగన్‌వాడీ సెంటర్లలో అదే విధంగా ఆరు సంవత్సరాల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు పాఠశాలల్లో టీకాలు వేస్తారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు టీకాను వేయించవచ్చు. టీకా మందు పొడి రూపంలో ఉంటుంది. పొడిని మరో సీసాలో ఉండే నీటిని కలపడం ద్వారా ఉపయోగిస్తారు. బుడ్డీలను కలిపిన తరువాత నాలుగు గంటల్లోపే మందును ఉపయోగించాల్సి ఉంటుంది. నాలుగు గంటలు దాటిన తరువాత ఉపయోగిస్తే అది ఉపయోగించిన వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. మందును కలిపిన తరువాత ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్లడానికి వీల్లేదు. టీకాను కేవలం 0.5 మోతాదు మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది.

టీకాను పొందకూడని వారు..

టీకాను అధిక జ్వరం, ఇతర తీవ్రవ్యాధులు ఉండటం, స్పృహలో లేకుండా ఉన్న చిన్నారులకు ఈ టీకా వేయించకూడదు. గతంలో మిజిల్స్ టీకా వేయించుకున్న తరువాత అలర్జీ అదే విధంగా ఇతర సైడ్ ఎఫెక్ట్‌లు ఉన్నవారు టీకాను వేయించుకోకూడదు.

ప్రాణాంతక వ్యాధుల నుంచి టీకాతో రక్షణ

ఇది వర్షాకాలం.. వ్యాధుల కాలం.. జలుబు, దగ్గు, ఆయాసం, తలనొప్పితో కూడిన జ్వరాలు సోకే ప్రమాదకర కాలం. మలేరియా జ్వరాలతోపాటు గన్యా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు సోకే సీజన్‌లో వాటి నుంచి రక్షణ పొందాలంటే శరీరంలో రోగ నిరోధకశక్తి పెరగాలి. అందుకు వ్యాక్సినేషన్ టీకాలు వేయించుకోవాలి.

తొమ్మిది నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల బాలలకు సోకే మీజిల్స్(తట్టు), రూబెల్లా వైరస్ సమర్థంగా ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం టీకా(ఎంఆర్)ను ప్రవేశపెడుతోంది.

ఎవరు వేయించుకోవాలి..

పోషకాహార లోపం కలిగిన చిన్నారుల్లో అతిసారం, నిమోనియా, వంటి ఇబ్బందులు కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వీరికి అధిక ప్రాధాన్యతనిచ్చి ఈ టీకా వేయాలి. తేలికపాటి శ్వాస సంబంధిత ఇబ్బందులు, అతిసారం, తక్కువ జ్వరం వంటి చిన్నచిన్న అస్వస్థతలు కలిగిన చిన్నా రులకు కూడా ఈ టీకాను ఇప్పించవచ్చు.

ఎవరికి వేయించరాదు

అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులు (అపస్మారక స్థితిలో ఉండటం) ఆస్పత్రులలో వివిధ రుగ్మతులతో చేరిన చిన్నారులు, గతంలో ఈ టీకాతో తీవ్రమైన అలర్జీ లేదా ప్రతి చర్యకులోనైన అనుభవం ఉన్నవారికి ఈ టీకాను ఇవ్వరాదు.

15 సంవత్సరాలలోపు వారికే ఎందుకు?

15 సంవత్సరాలలోపు వయస్సు గల చిన్నారులలో ఈ వైరస్ సోకిన కేసులు అధికంగా ఉంటాయి. ఈ కారణంగా ప్రభుత్వం ఆ వయస్సు వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి ఆ వయస్సు వారినే లక్ష్యంగా ఎంచుకుంది.

టీకాను ఎక్కడ వేస్తారు..

టీకా కేంద్రాల్లో మాత్రమే వేస్తారు. పల్స్‌పోలియో మాదిరిగా ఇంటింటికి తిరిగి వేయరు. అన్ని పాఠశాలలు, పాఠశాలలకు వెళ్లని, మిగిలిపోయిన చిన్నారులకు సంచార కేంద్రాలలో టీకాలను అందిస్తారు.

మీజల్స్(తట్టు) రూబెల్లా వల్ల వచ్చే వ్యాధులు

మీజల్స్(తట్టు) రూబెల్లా అనేది ప్రాణాంతకమైన వ్యాధి, చిన్నారులలో వైకల్యాలు, మరణాలకు ఇదొకటి ప్రధాన కారణం. ప్రధానంగా దగ్గడం, తుమ్మడం ద్వారా వచ్చే తుంపరలతో ఒకరి నుంచి ఇతరులకు వ్యాపిస్తుంది. దద్దుర్లు (తట్టుపోసినప్పుడు) కనబడటానికి ముందు 7రోజుల నుంచి, ప్రారంభమైన తర్వాత 7రోజుల వరకు ఇది ఇతరులకు వ్యాపిస్తుంది. అతిసారం, నిమోనియా, నోటిపూత, చెవి ఇన్ఫెక్షన్, కళ్లు దెబ్బతినడం వంటి సమస్యలు రావచ్చు. ఇది కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారి తీయవచ్చు. గర్భిణిగా ఉన్నప్పుడు కలిగే రూబెల్లా ఇన్ఫెక్షన్‌తో గర్భం కోల్పోవడం లేదా మృత శిశువు జన్మించడం, వినికిడి లోపం, గుండె సంబంధిత లోపాలకు దారి తీయవచ్చు. ఇమ్యూనైజేషన్ పొందిన చిన్నారులకు మీజిల్స్(తట్టు), రూబెల్లా ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.



9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు వారికి వేయించాలి

ఈనెల 17 నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో టీకా వేయించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. రెండోసారి టీకా వేయించడం మూలంగా ఎలాంటి దుష్ప్రభావం ఉండదు. 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికకు రుతుక్రమం నడుస్తున్నప్పటికి టీకా పొందాల్సి ఉంటుంది.

-దశరథ్, వికారాబాద్ జిల్లావైద్యాధికారి



ఎంఆర్ టీకాతో రక్షణ

వైరస్ సోకకుండా జాగ్రత్త పడడానికి ఉన్న ఏకైక మార్గం వ్యాక్సినేషన్ చేయించకోవడం. 9నెలలు నుంచి 15సంవత్సరాల లోపు చిన్నారులందరికీ టీకా వేయించాలి. గతంలో వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు కూడా ఈ టీకాను మళ్లీ ఇస్తారు.

- డాక్టర్ అనిల్, చిన్నపిల్లల వైద్యనిపుణులు, తాండూరు

అడ్డగోలుగా నిర్మాణాలు



ఘట్‌కేసర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం(ఫైల్)

నామమాత్రంగా చర్యలు

పంచాయతీలకు, హెచ్‌ఎండీఏ ఆదాయానికి గండి

అక్రమ నిర్మాణాలతో నిర్వీర్యం అవుతున్న పంచాయతీలు

ఘట్‌కేసర్ : మండలంలోని పలు గ్రామాలలో అడ్డగోలుగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఘట్‌కేసర్ మండలం హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్నందున ఎల్‌ఆర్‌ఎస్ అనుమతులతో ఇళ్ళు నిర్మించాల్సి ఉంటుంది. నిబంధనలు పాటించకుండా కొందరు అక్రమార్కులు దొడ్డిదారిన అనుమతులు పొంది ఇళ్ళు నిర్మిస్తున్నారు. దీంతో ఇటు పంచాయతీలకు, అటు హెచ్‌ఎండీకు రావాల్సిన ఆదాయానికి భారీ గండి పడుతున్నాయి. మరి కొంతమంది అక్రమార్కులు పంచాయతీలకు సంబంధం లేకుండానే అనుమతులు సంపాదిస్తున్నారు. ముఖ్యంగా ఆక్రమ లేఅవుట్లకు మృతి చెందిన సర్పంచ్‌ల సంతకాలు పోర్జరీ చేసి లేఅవుట్లు చేస్తుంటారు. అక్రమ నిర్మాణాల పట్ల స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఘట్‌కేసర్ మండలంలో ఇప్పటి వరకు 456 ఆక్రమ లేఅవుట్లను గుర్తించారు. మండలంలో ఇప్పటి వరకు దాదాపు 40 వరకు హెచ్‌ఎండిఏ లేఅవుట్లు ఉన్నట్లు అంచనా. 174 అక్రమ నిర్మాణాలను గుర్తించినట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి తెలిపారు. ఇది అధికారిక లెక్కలు మాత్రమే, అనధికారంగా వేలాది నిర్మాణాలు ఉంటాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా హెచ్‌ఎండీఏ అధికారులు అటువైపు కన్నెతి చూడరనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల మండలంలోని చౌదరి గూడ, ప్రతాప్‌సింగారం, కాచవానిసింగారం పంచాయతీలో ఎల్‌ఆర్‌ఎస్ లేకుండా నిర్మిస్తున్న పలువురు అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో ప్రతాప్‌సింగారంలోని అసైన్డ్ భూమిలో నిర్మించిన నిర్మాణాలు కూల్చివేశారు. చౌదరిగూడ పంచాయతీలో ఎల్‌ఆర్‌ఎస్ లేకుండా నిర్మించిన నిర్మాణాల్ని నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు. కాచవానిసింగారంలో అదే పరిస్థితి నెలకొన్నది. చౌదరిగూడలో రాత్రికి రాత్రే నిర్మాణాలు సాగిస్తున్నారని, అక్రమ నిర్మాణాదారులపై చర్యలు తీసుకోవాలని సదరు పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. చౌదరి గూడ పంచాయతీ పరిధిలో 1600 గజాల స్థలంలో హెచ్‌ఎండీఏ, ఎల్‌ఆర్‌ఎస్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. చౌదరి గూడలోని అసైన్డ్ భూమిని ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సందర్శించి పరిశీలించిన విషయం తెలిసిందే. పెద్దల అండదండలతో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల విషయమై ఇటీవల మండలంలోని అఖిలపక్ష నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో అధికారులు సంకటంలో పడ్డారని చెప్పొచ్చు.

సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు అడ్డగోలు అనుమతులు జారీ చేశారు. ఈ అనుమతుల విషయం తేలకుండానే తిరిగి నిర్మాణాలు చేపడుతుండటంతో ప్రస్తుత పంచాయతీ కార్యదర్శులు ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. అక్రమ నిర్మాణాల విషయమై గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులకు జిల్లా యంత్రాంగం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇటీవల మేజర్ పంచాయతీ అయిన ఘట్‌కేసర్‌లో ఆరు అక్రమ నిర్మాణాల నాల్గవ అంతస్తును కూల్చివేశారు.

ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

మీసాల సుధాకర్ రావు, పంచాయతీ సభ్యుడు ఘట్‌కేసర్



ఘట్‌కేసర్‌లో అడ్డగోలుగా భవనాలు నిర్మిస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యంగా మారింది. అధికారులు చిత్తశుద్ధితో పని చేసి ఆక్రమ నిర్మాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

అసైన్డ్ భూములనూ వదలడం లేదు

పల్లె బాబూరావు, మాజీ ఉపసర్పంచ్ కొర్రెముల



అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్నా పంచాయతీ, రెవెన్యూ, హెచ్‌ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పంచాయతీలకు, హెచ్‌ఎండీఏకు భారీగా నష్టం వాటిల్లుతున్నది. ఒక్కో పంచాయతీలో వందల కొద్దీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

అక్రమ నిర్మాణాల గురించి పైఅధికారులకు నివేదిక అందించాం

సునంద, మండల విస్తరణ అధికారి

మండలంలో ఆక్రమ నిర్మాణాలను గుర్తించి పై అధికారులకు నివేదిక అందజేశాము. గతంలో ఈ మండల అధికారులు మరో మండలంలో కూల్చివేతలలో పాల్గొని, మరో మండలంకు చెందిన అధికారులు ఘట్‌కేసర్‌లో కూల్చివేతలు చేపట్టారు. పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాము.

ఆహ్లాదంగా ఆస్పత్రి

రెండేళ్లనాటి సంకల్పమే నేటి పచ్చదనం

పచ్చని పందిరి కప్పుకున్న చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం

ఆస్పత్రికి వచ్చే రోగులకు పచ్చదనంతో సగం రోగం యామం

'హరితహారానికి' స్ఫూర్తి



దవాఖాన చుట్టూ ఏపుగా పెరిగి మొక్కలు (ఇన్‌సెట్‌లో) చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పరిగి: చిట్యాల దవాఖాన ఏడాది పొడవునా పచ్చదనంతో కళకళాడుతూ చూపరులకు ఆహ్లాదం కలిగిస్తోంది. పరిగి మండలం చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హరితహారంలో మొక్కలు పెంచడంలో జిల్లాలోనే ఆదర్శ ఆరోగ్య కేంద్రంగా కొనసాగుతోంది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ ఎదిగిన టేకు, వేప చెట్ల ఆకులతో స్వాగతం పలుకుతుంటోంది. ఆరోగ్య కేంద్రం ఆవరణలో పెరిగిన చెట్ల మధ్య రోగులు మంచి వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత హరితహారంలో ప్రభుత్వ కార్యాలయాల్లో నాటిన మొక్కలు ఏ ఒక్క కార్యాలయంలో కూడా కనిపించడం లేదు. అయితే చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 1000 మొక్కలు నాటితే 990 మొక్కలు నేడు పచ్చగా కనిపిస్తున్నాయి. నాటిన మొక్కలు ఎండిపోకుండా అక్కడ సిబ్బంది వాటిని కాపాడడం కోసం ఎంతో కష్టపడుతున్నారు. ఆసుపత్రి సిబ్బందితోపాటు అక్కడ దినసరి కూలీగా పని చేసే నర్సయ్య మొక్కలకు నీళ్లు పోయడం దగ్గర నుంచి మొక్కల చుట్టు ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను తొలగిస్తూ ఆ మొక్కల పెంపకానికి చర్యలు తీసుకున్నారు. గత ఏడాది సీఎం కార్యాలయం ఓఎస్‌డి ప్రియాంకవర్గీస్ కూడా చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి అభినందించారు. చెట్ల పెంపకంతో గ్రామ సర్పంచ్ ప్రశంసాపత్రాన్ని కూడా అందుకున్నారు.

పిల్లల్లా పెంచుతున్నాం.

జయప్రకాశ్, సీనియర్ సహాయకులు



మొదటి విడత హరితహారంలో 1000 మొక్కలు నాటాం. 990 మొక్కలు బతికి పెద్దగా అయ్యాయి. నిత్యం వాటిని పిల్లల్లా కాపాడడం వల్లనే ఇప్పుడు అంత పెద్దగా అయ్యాయి.

రెండేళ్ళపాటు సాకితే పెద్దగా అయ్యాయి

నర్సయ్య, దినసరికూలి



2015లో మొక్కలు నాటాం. రెండేళ్ళపాటు రాత్రింబవళ్లు నీళ్ళు పోశాను. అప్పుడు ప్రహరీ కూడా లేకుండే. తాను చుట్టూ కంపచెట్లను నరికి ఏం రాకుండా ఏర్పాటు చేశాను.

ఫ్యాషన్‌గా టిక్లీ తిలకం

పెళ్లికూతురు అలంకరణకు వాడకం



పెద్దేముల్ : ఒకప్పుడు కుంకుమతో దిద్దే తిలకం రాను రాను ఫ్యాషన్‌గా మారిపోతోంది. కుంకుమతో పెట్టుకునే బొట్టుకు ఏమాత్రం తీసిపోకుండా మారుతున్న పరిస్థితులను బట్టి టిక్లీలు వచ్చేశాయి. మార్కెట్‌లో అనేక రకాలుగా అవి లభిస్తున్నాయి. మహిళల సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బొట్టు గతంలో కుంకుమ, ఐటెక్స్ కుంకుమ తిలకం మాత్రమే ఉండేవి. నుదుటన బొట్టు ధరించడం పవిత్రతకు నిదర్శనమే కాకుండా స్త్రీల ఐదవతనానికి, సౌభాగ్యానికి సంకేతంగా నిలుస్తుంది. అంతే కాకుండా కుంకుమ బొట్టు వల్ల దృష్టిలోపం తగలకుండా ఉంటుందని కూడా నమ్మకం. బొట్టు పెట్టుకోవడం ఆచారంతో పాటు అలంకరణకు ప్రతిరూపం పూర్వీకులు మొదట్లో కుంకుమను పెట్టుకునే వారు. అది రాను రాను ఐటెక్స్ కుంకుమ తిలకంగా రూపుదిద్దుకుని మహిళల మనస్సు దోచుకుంది. కాలం మారుతున్న కొద్ది విభిన్నమైన కలర్లలో ప్లేన్ టిక్లీలు, కటింగ్ డిజైన్స్, స్టోన్స్ టిక్లీలు, కల్యాణం స్టిక్కర్లు, డ్రెస్ మ్యాచింగ్ టిక్లీలు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. మహిళలను ఆకట్టుకునే విధంగా పెటల్స్, సింధూరి, మెందిజిల్ వంటి విభిన్న రంగుల్లో టిక్లీలు తయారు చేస్తున్నారు. పెళ్ళికూతురు, పెళ్ళికొడుకు ముస్తాబు చేయడానికి ఐరేని కుండలు అందంగా అలంకరణ చేయడానికి కూడా ఈటిక్లీలను వాడుతున్నారు. అందుకే టిక్లీలకు గిరాకీ పెరిగింది. టిక్లీలు కొనడం కూడా మహిళలకు షాపింగ్ చేయడంలో ఒక భాగమైంది.

పెళ్లిళ్లు, పండగల సమయంలో అమ్మకాలు బాగుంటాయి

సరిత, మహాలక్ష్మి లేడీస్ కార్నర్



పెళ్ళిళ్లు...పండగల సమయంలో స్టిక్కర్ల అమ్మకాలు బాగుంటాయి. టిక్లీలు లేకుండా పెళ్ళి జరగదంటే నమ్మాలి. పెళ్ళి తంతులో టిక్లీలు ప్రధాన భాగమయ్యాయి.

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబందు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L = $\frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M = $\frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N = $\frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O = $\frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P = $\frac{315}{3}$
= 105 km/hr
Required % = $\left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% » 54%

4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% = $\left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% » 64%

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile + 25%		Laptop − 15%
	+5%	
[5−(−15)] = 20%		[25 −5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile = $\frac{78000}{2} \times 1$
= ₹ 39,000

